


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఏఐ మాత్రమే కాదు..
**క్వాంటంపైనా దృష్టి పెట్టాం**
- సీఎం చంద్రబాబు
3

# స్వతంత్ర సంస్థగా ఏపీడీసీ



- ఏపీఎస్ఎఫ్ఎల్ నుంచి విడదీసేందుకు కేబినెట్ ఓకే
- ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ-కేబినెట్ భేటీ
- కీలక అంశాలకు ఆమోదం తెలిపిన కేబినెట్
- డీఎల్ పురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటు
- త్రీస్టార్, పైబడిన బార్ లైసెన్స్ ఫీజుల కుదింపు
- యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్
- సాగర్ లెఫ్ట్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణం
- కొత్తగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు
- జలహారతి పరిధిలోకి పోలవరం-బనకచర్ల
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

2



అనకాపల్లి జిల్లాకు
## భారీ బల్క్ డ్రగ్స్ కంపెనీ

- రూ.5,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న లారెస్ ల్యాబ్స్
- 7,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- భూములు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత

3



## ఎయిర్ ట్యాక్సీ రూపకర్తకు సీఎం చంద్రబాబు అభినందన

3

## ‘పల్లె నిద్ర’ చేయాల్సిందే

- నెలలో నాలుగు రోజులు పాల్గొనాలి
- సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రుషికొండపై మీ అభిప్రాయాలు చెప్పండి
- వైసీపీ కుట్రలను మరింతగా తిప్పికొట్టాలి
- మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

3



## అమరావతి కోసం...

*- సీఎంకు రూ.4.5లక్షల విరాళం అందచేత*

3



రెడ్ బుక్ పేరు వింటే..
## వైసీపీ నేతలకు వణుకు

- ఆ భయంతోనే ఒకరికి గుండెపోటు, మరొకరు బాత్రూమ్‌లో పడి చేయి విరగ్గొట్టుకున్నారు
- చట్టాలను ఉల్లంఘించిన వారి కోసమే రెడ్ బుక్
- జగన్ మాదిరిగా ప్రతిపక్షనేత ఇంటి గేట్లకు తాళ్లు కట్టడం లేదు, స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం
- తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు నీతులు చెబుతాడా?
- పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తు
- మీడియాతో మంత్రి నారా లోకేష్

4

## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం

- దశాబ్దాల సమస్యను 10 నెలల్లో పరిష్కరించా
- అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా
- నా మెజారిటీ కంటే ప్రత్యర్థులకు వచ్చిన ఓట్లు తక్కువ, వారి మాటలను పట్టించుకోను
- కామన్ ఫెసిలిటీ సెంటర్, జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు
- త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు భేటీ

## 14న రాష్ట్రానికి 16వ ఆర్థిక సంఘం రాక

3



పేదింటి గోవిందుకు..
## బట్టలు పెట్టి మరీ ఇంటి పట్టా

- ఆనందంతో పొంగిపోయిన రాజమండ్రి గోవిందు కుటుంబం
- మరో 30ఏళ్లు మీరే ఎమ్మెల్యేగా ఉండాలని మంత్రి లోకేష్‌కు దీవెనలు
- ఆప్యాయంగా మంత్రి లోకేష్‌కు పాయసం తినిపించిన కుటుంబసభ్యులు
- 91వేల మెజారిటీ ఇవ్వడంతో తనపై బాధ్యత పెరిగిందన్న లోకేష్

5





# స్వతంత్ర సంస్థగా ఏపీడీసీ

- ఏపీఎస్ఎఫ్ఎల్ నుంచి విడదీసేందుకు కేబినెట్ ఓకే
- ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ-కేబినెట్ భేటీ
- కీలక అంశాలకు ఆమోదం తెలిపిన కేబినెట్
- డీఎల్ పురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటు
- త్రీస్టార్, పైబడిన బార్ లైసెన్స్ ఫీజుల కుదింపు
- యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్
- సాగర్ లెఫ్ట్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణం
- కొత్తగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు
- జలహారతి పరిధిలోకి పోలవరం- బనకచర్ల
- వివరాలు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి




అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పలు కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది.

## క్యాబినెట్ ఆమోదం పొందిన అంశాలు

చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఇ-క్యాబినెట్ పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉపాధి అకాశాలు కల్పనకు మంత్రి మండలిలో పలు నిర్ణయాలు తీసుకున్నట్టు మంత్రి కొలుసు వెల్లడించారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ దాదాపు రూ.లక్షా 35వేల కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందన్నారు. అలాగే ఆర్సెలర్ కోరిన విధంగా అనకాపల్లి జిల్లాలోని డిఎల్ పురంవద్ద 2.9 కి.మీ.ల వాటర్‌ఫ్రంట్‌తో ఒక క్యాప్టివ్ పోర్టు ఏర్పాటుకూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అయితే క్యాప్టివ్ పోర్టు అనుమతికై కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ (కెజిపిఎల్)కు సంబంధించిన పోర్టు రాయితీ ఒప్పందంలోని క్లాజు నెం.30.1.1 (ఇండియన్ పోర్టు యాక్టు-1908)ను సవరించినట్టు మంత్రి కొలుసు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల స్టీల్ ప్లాంట్‌ను రూ.55,964 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తారన్నారు. జనవరి 2029 నాటికి తొలి దశ ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందని, మొదటి దశలో దాదాపు 20 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంగల రెండో దశ స్టీల్‌ప్లాంట్‌ను రూ.80 వేల కోట్ల పెట్టుబడితో 2033కి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. రెండోదశలో దాదాపు 35 వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి దశలో ఏర్పాటయ్యే ఉక్కు పరిశ్రమకు అనుసంధానంగా 20.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల క్యాప్టివ్ పోర్టును రూ.5,816కోట్ల వ్యయంతో జనవరి 2029కల్లా ఏర్పాటవుతుందన్నారు. దీనిద్వారా వెయ్యిమందికి ఉద్యోగాలు కల్పించబడతాయని మంత్రి కొలుసు వివరించారు. అలాగే, ఏడాదికి 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం గల రెండో దశ స్టీల్ ప్లాంట్ అనుసంధానంగా రెండోదశ క్యాప్టివ్ పోర్టును రూ.5,380 కోట్లు వ్యయంతో జనవరి 2029 కల్లా ఏర్పాటు చేయబడుతుందని, దీని ద్వారా ఐదువేల మందికి ఉద్యోగాలు కల్పించబడతాయని మంత్రి వివరించారు. ఈ ప్రాజక్టు నిర్మాణంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్ధేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని వివరించారు. కూటమి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంటును ప్రయివేట్‌పరం కాకుండా చూడటమే కాకుండా, కరెంటు బిల్లు రూ.2,400 కోట్లను ఈక్విటీగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఫలితంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ మార్చి మాసంలో లాభాలను ఆర్జించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ పోలిసింగ్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ పోలీసులను అక్కడ సెక్యూరిటీగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో తీరప్రాంతం అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించిందని, అవకాశం ఉన్నచోట పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి కొలుసు వివరించారు.

రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాన్ని అభివృద్ధిపర్చడం ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని వృద్ధి చేయడమే కాకుండా ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున మెరుగుపర్చవచ్చని ముఖ్యమంత్రి ఈ రంగం అభివృద్ధిపై దృష్టి సారించారు. టెంపుల్ టూరిజంకు కూడా పెద్దఎత్తున అవకాశాలున్నాయి. పర్యాటకులకు సరిపడా రూములు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో దాదాపు 50,000 రూములను నిర్మించాలన్న లక్ష్యంతో పర్యాటక శాఖ ఉంది. ఫలితంగా రాష్ట్రంలోని 3 స్టార్, అంతకంటే ఎక్కువ కేటగిరీ హెూటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును రూ.66 లక్షలనుండి రూ.25 లక్షలకు తగ్గించడానికి ఆమోదం కోసం యువజన సర్వీసులు, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని ఆతిథ్య రంగాభివృద్ధికి తగిన అనుకూల వాతావరణాన్ని కల్పించడమవుతుంది. ఆతిథ్య మరియు పర్యాటక రంగం ఇతర రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధి చెందడానికి ఊతమిస్తూ తద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడంతో పాటు మరిన్ని ఉద్యోగావకాశలు కల్పించబడతాయి.

చాలా సంవత్సరాల తదుపరి ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని పెద్దఎత్తున రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని రకాల కళలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కూడా ఉంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉగాది పురస్కారాలకు సంబంధించి యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

హడ్కో నుంచి ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ రూ.710 కోట్ల మేర ఋణాన్ని తీసుకునేందుకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదించింది. ఏపీ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు-2025కి ఆమోదం లభించింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకూ కేబినెట్ ఓకే చెప్పింది. గోదావరి నది వరద జలాలను, ఇతర ప్రాజెక్టులను ఉపయోగించుకునేందుకు నిర్ధేశించబడిన "పోలవరం -బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్" పనులను పూర్తి చేయడానికి కంపెనీల చట్టం, 2013 ప్రకారం నూరుశాతం ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీగా జల వనరుల శాఖ "జలహారతి కార్పొరేషన్" పేరిట స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు, దానికి అవసరమైన డైరెక్టర్లు, ఇతర సిబ్బందిని సమకూర్చుకునేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని జలవనరులను అన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో మరీ ప్రత్యేకించి రాయలసీమను రతనాల సీమగా మార్చాలనే లక్ష్యంతో ప్రాజెక్టును ప్రతిపాదించడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.80 వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయడం తెలిసిందే.

# 'పల్లె నిద్ర' చేయాల్సిందే

- నెలలో నాలుగు రోజులు పాల్గొనాలి
- సాధించిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రుషికొండపై మీ అభిప్రాయాలు చెప్పండి
- వైసీపీ కుట్రలను మరింతగా తిప్పికొట్టాలి
- మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగు రోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగోవంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు.

మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చించారు. జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్న దానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్‌ను సందర్శించాలన్నారు. తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. పాస్టర్ ప్రవీణ్ మృతి వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోందని సీఎం మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని చెప్పారు. "ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే.. లేని నిందలు వేసేందుకు కుట్ర చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదాం" అని చంద్రబాబు మంత్రులకు దిశా నిర్దేశం చేశారు.


## అనకాపల్లి జిల్లాకు

# భారీ బల్క్ డ్రగ్స్ కంపెనీ

- రూ.5,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్న లారెస్ ల్యాబ్స్
- 7,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- భూములు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత



అమరావతి (చైతన్య రథం): అనకాపల్లి జిల్లా గోరపూడి గ్రామంలోని ఐపీ రాంబిల్లి ఫేజ్-2లో లారెస్ ల్యాబ్స్ సంస్థ బల్క్ డ్రగ్స్ పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చింది. లారెస్ ల్యాబ్స్ దాదాపు రూ.5,000 కోట్లు ఇక్కడ పెట్టుబడిగా పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 7,500 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ల్యారెస్ ల్యాబ్స్ ఇప్పటికే విశాఖ పరిసర ప్రాంతాల్లో 2007నుంచీ పెట్టుబడులు పెడుతూ వస్తోంది. ఇప్పటివరకు రూ.6,500 కోట్లతో తయారీ యూనిట్లు నెలకొల్పగా, 10 వేలమందికి ఉద్యోగాలు దక్కాయి. లారెస్ ల్యాబ్స్ సంస్థకు బెంగళూర్, హైదరాబాద్‌లో కూడా యూనిట్లున్నాయి. సంస్థ విస్తరణలో భాగంగా రాంబిల్లిలో పరిశ్రమలు పెడుతోంది. ఫర్మంటేషన్, క్రాప్ సైన్స్ కెమికల్స్, గ్రీన్ కెమిస్ట్రీవంటి స్పెషాలిటీ కెమికల్స్ ఉత్పత్తి చేయనుంది. ఏపీలో సంస్థ విస్తరణపై కొద్ది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతో లారస్ ల్యాబ్స్ సంప్రదింపులు జరుపుతోంది. లారస్ ల్యాబ్స్ సీఈవో చావా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ చావా నరసింహారావు గురువారం సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు.



భూకేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని చెప్పిన ముఖ్యమంత్రి... భూ కేటాయింపులతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని... సాధ్యమైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించాలని కోరారు. పరిశ్రమ ఏర్పాటు ద్వారా పెద్దఎత్తున యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



## రాష్ట్ర ఆర్థిక శాఖతో

# సీఎం చంద్రబాబు భేటీ


### 14న రాష్ట్రానికి 16వ ఆర్థిక సంఘం రాక

అమరావతి (చైతన్య రథం): నాలుగు రోజుల పర్యటన నిమిత్తం 16వ ఆర్థిక సంఘం ఈనెల 14న రాష్ట్రానికి రానుంది. ఆర్థిక సంఘంతో ఈనెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి తగు సాయం చేయాలని కోరనున్నారు.

దీనిపై సన్నాహకంగా ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎయిర్ ట్యాక్సీ రూపకర్తకు

# సీఎం చంద్రబాబు అభినందన



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబును గుంటూరుకు చెందిన మ్యాగ్నమ్ వింగ్స్ సీఈఓ అభిరామ్ చావా కలిశారు. ఇటీవల తాను తయారుచేసిన ఎయిర్ ట్యాక్సీ గురించి సచివాలయంలో సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అభిరామ్‌ను సీఎం అభినందించారు. ఎయిర్ ట్యాక్సీ వివరాలు, సెక్యూరిటీ ఫీచర్స్, తయారీకి అయిన ఖర్చువంటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రెండుసీట్ల సామర్థ్యంతో ఎయిర్ ట్యాక్సీని తయారు చేశానని అభిరామ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు సివిల్ ఏవియేషన్ అనుమతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వపరంగా కేంద్రంతో మాట్లాడి సహకారం అందిస్తామని సీఎం అన్నారు. ఈ పరిశోధనలు కొనసాగించాలని అభిరామ్‌కు సీఎం చంద్రబాబు సూచించారు.

## ఏఐ మాత్రమే కాదు.. క్వాంటంపైనా దృష్టి పెట్టాం

- సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లోనే కాదు, క్వాంటం టెక్నాలజీలోనూ ఆంధ్రరాష్ట్రం నాయకత్వం వహించడానికి సన్నద్ధమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికపై పోస్టు చేశారు. భారతదేశంలో ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) పై ఏ ప్రాతిపదిక అనుసరిస్తున్నారో గమనించడం అద్భుతంగా ఉంది. సృజనాత్మకత విస్ఫోటనం చూడటానికి మేము ఇష్టపడతాము. భారతదేశం ప్రపంచాన్ని అధిగమిస్తోందంటూ శామ్ ఆల్ట్‌మన్‌పెట్టిన ఎక్స్‌పోస్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. 'ఖచ్చితంగా! భారతదేశం తన ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ఏఐ ఆధారిత పురోగతికి కేంద్రంగామారడానికి సిద్ధంగా ఉంది. మీ తదుపరి భారతదేశ పర్యటనలో అమరావతికి మిమ్మల్నిస్వాగతించడం, భవిష్యత్తును మేము రూపొందించేటప్పుడు మా దార్శనికతను మీతో పంచుకోవడం ఆనందంగా ఉంటుంది. ఏఐ మాత్రమే కాదు,ఆంధ్రప్రదేశ్ కూడా క్వాంటం టెక్నాలజీలో నాయకత్వంవహించడానికి సిద్ధంగా ఉంది' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్పందనగా పోస్టు చేశారు.

## అమరావతి కోసం...

### -సీఎంకు రూ.4.5లక్షల విరాళం అందచేత



అమరాతి (చైతన్య రథం): రాజధాని అమరావతి నిర్మాణానికి ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ కెవి రామకృష్ణ, ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనురాధ రూ.4.5 లక్షల విరాళాన్ని అందించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిసి.. రూ.4.5 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ దంపతులను సీఎం చంద్రబాబు అభినందించారు.

# రెడ్ బుక్ పేరు వింటే..

# వైసీపీ నేతలకు వణుకు

- ఆ భయంతోనే ఒకరికి గుండెపోటు, మరొకరు బాత్రూమ్‌లో పడి చేయి విరగ్గొట్టుకున్నారు
- చట్టాలను ఉల్లంఘించిన వారి కోసమే రెడ్ బుక్
- జగన్ మాదిరిగా ప్రతిపక్షనేత ఇంటి గేట్లకు తాళ్లు కట్టడం లేదు, స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం
- తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు నీతులు చెబుతాడా?
- పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తు
- మీడియాతో మంత్రి నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. అలా భయపడి ఇప్పటికే ఒకరికి గుండె పోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్‌లో పడి చేయి విరిగ్గొట్టుకున్నారన్నారన్నారు. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గురువారం నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసింది.. మేము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామన్నారు. మేము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదు, తప్పుడు కేసులు బనాయించడం లేదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసునని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే..

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్ట చేత బట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాట మేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమరైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరెక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపైతప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిపేర్లు రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తానని చెప్పానని మంత్రి లోకేస్ తెలిపారు.

## జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు కూడా మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక జగన్ ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్‌కు లేదు. ఇక ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటికి దారికోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## విజనరీకి ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది!

విజనరీ లీడర్‌కు, ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఐటీ అంటే.. కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ ఐటీరంగంలో ఎన్ని లక్షలమంది యువత ఉద్యోగాలుచేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటీ టవర్, ఐఎస్‌బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈ రోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పీ4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారని మంత్రి లోకేష్ వివరించారు.

## రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్ని రకాల మిర్చికి కనీస మద్దతు ధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా. గిట్టుబాటు ధరలపై మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్‌లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. కొన్నిరకాల పంటలు ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

# ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం

- దశాబ్దాల సమస్యను 10 నెలల్లో పరిష్కరించా
- అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా
- నా మెజారిటీ కంటే ప్రత్యర్థులకు వచ్చిన ఓట్లు తక్కువ, వారి మాటలను పట్టించుకోను
- కామన్ ఫెసిలిటీ సెంటర్, జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు
- త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ గురువారం ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... గతంలో మంగళగిరిలో జేసీబీ పాలన చూశాం, ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చాక దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం, ఇచ్చిన మాట ప్రకారం ఉండవల్లిలో తొలిపట్టాను అందజేశానని తెలిపారు. మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చా. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వీరిని వేరే ప్రాంతాలకు పంపితే అక్కడకు వెళ్లి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. వారి కష్టాలు చూశాకే అధికారంలోకి వచ్చాక బట్టలుపెట్టి మరీ శాశ్వత పట్టాలు ఇస్తానని చెప్పాను, ఆహామీని నెరవేర్చుతున్నందుకు ఆనందంగా ఉంది. తొలివిడతగా 3వేల మందికి శాశ్వత పట్టాలు అందజేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఘనవిజయంతో నా బాధ్యత పెరిగింది

2019ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీ చేసి 5,300ఓట్ల తేడాతో ఓడిపోయాను. మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజునుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించా. గతఅయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశా. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు, సొంత డబ్బుతో ఉచితంగా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, వైద్యసేవల కోసం ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం మంగళగిరి ప్రీమియర్ లీగ్, ప్రతి గ్రామానికి స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చాం. మంగళగిరిలో ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం. ఎన్నికల ప్రచారంలో 50 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరా. నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని చెప్పా. మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీ 91 వేలతో నన్ను గెలిపించారు. ఈ ఘన విజయంతో నాలో కసి, బాధ్యత పెరిగిందని మంత్రి లోకేష్ అన్నారు.

## మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పార్కులు, ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్‌లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నాం. మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజలకల అయిన వంద పడకల హాస్పటల్‌ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్‌తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.

## మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మారుస్తా

చేనేతలకు అధునాతన సాంకేతికతపై శిక్షణ, డిజైనింగ్ కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. స్వర్ణకారుల కోసం 75ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. దీని వల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తున్నాం. ఏపీలోనే మంగళగిరిని నెం.1గా నిలపాలన్నది మా లక్ష్యం. కుప్పం, హిందూపురం మాదిరి మంగళగిరిని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మారుస్తా. ఇందు కోసం గత పదినెలలుగా అహర్నిశలు కష్టపడుతున్నా. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేద ప్రజల రెండున్నర దశాబ్దాల కోరికను ఈరోజు నెరవేర్చా. మంగళగిరిని చూశాక రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై వత్తిడి పెరుగుతుందని మంత్రి లోకేష్ అన్నారు.

## 3 విడతల్లో అందరికీ శాశ్వత పట్టాలు

ఈరోజు ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ విలువ రూ.9 లక్షలు. మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో మాదిరి బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం లేదు. పేదల దశాబ్దాల కల నెరవేరుస్తున్నాం. అటవీ భూముల్లో నివసించే వారికి ఆయా శాఖలతో మాట్లాడి జాగ్రత్తగా సమస్య పరిష్కరించాల్సి ఉంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే ప్రజలకు మూడువిడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రస్తుతం 150 గజాల్లోపు ఉంటున్న 3వేల మందికి పట్టాలు ఇస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి ఇస్తాం, 3వ విడత మిగిలిన వారందరికీ పట్టాలఅందజేతకు చర్యలు తీసుకుంటాం. కాల్వగట్లపై నివసించే వారికి ప్రత్యామ్నాయం కోసం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషిస్తున్నాం. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, సీఆర్‌డీఏ పరిధిల్లో ఉన్న గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వేర్వేరు మోడల్స్ సిద్ధం చేస్తున్నాం. మంగళగిరిలో నాపై ప్రత్యర్థుల విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదు. 2024 ఎన్నికల్లో నాకు వచ్చిన మెజారిటీ కంటే వారికి వచ్చిన ఓట్లు తక్కువ. కష్టపడి పనిచేసి మంగళగిరి ప్రజల మనసు గెలిచానని మంత్రి లోకేష్ చెప్పారు.

## పేదింటి గోవిందుకు..

# బట్టలు పెట్టి మరీ ఇంటి పట్టా





- **ఆనందంతో పొంగిపోయిన రాజమండ్రి గోవిందు కుటుంబం**
- **మరో 30ఏళ్లు మీరే ఎమ్మెల్యేగా ఉండాలని మంత్రి లోకేష్‌కు దీవెనలు**
- **ఆప్యాయంగా మంత్రి లోకేష్‌కు పాయసం తినిపించిన కుటుంబసభ్యులు**
- **91వేల మెజారిటీ ఇవ్వడంతో తనపై బాధ్యత పెరిగిందన్న లోకేష్**

మంగళగిరి (చైతన్యరథం): ఉండవల్లి రజకుల కాలనీలోని కొండవాలు ప్రాంతంలో రాజమండ్రి గోవిందు కుటుంబం గత పదిహేనేళ్లుగా ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తోంది. అది కొండ పోరంబోకు కావడంతో ఇప్పటివరకు ఆ ఇంటిపై వారికి ఎటువంటి అధికారిక హక్కులు లేవు. మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యి, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గురువారం గోవిందు ఇంటికి వెళ్లి బట్టలు పెట్టి మరీ శాశ్వత ఇంటి పట్టాను అందజేశారు. దీంతో గోవిందు కుటుంబం ఆనందంతో పొంగిపోయింది. మరో 30ఏళ్లు మంగళగిరికి మీరే ఎమ్మెల్యేగా ఉండాలయ్యా అని గోవిందు కుటుంబసభ్యులు లోకేష్‌కు దీవెనలు అందించింది. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో మంత్రి లోకేష్.. గోవిందు ఇంటికి చేరుకున్నారు. గోవిందు కుటుంబం లోకేష్‌ను సాదరంగా తమ ఇంటిలోకి ఆహ్వానించింది. వారి కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. తాము దుగ్గిరాల నుంచి ఇక్కడకు వచ్చి 2008లో ఇల్లు నిర్మించుకున్నామని గోవిందు, ఆయన భార్య సీతామహాలక్ష్మి తెలిపారు. ఇల్లు నిర్మించుకున్న తర్వాత పట్టా కోసం గత పదిహేనేళ్లుగా తమ సంఘ పెద్దలతోపాటు తాము ఎన్నోసార్లు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. మీరు మాకు చేసిన సాయం జీవితంలో మరువలేమన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... నాపై ఎంతో నమ్మకంతో 91వేల మెజారిటీతో నన్ను మీరు గెలిపించారు, ఇంత భారీ మెజారిటీ ఇస్తారని నేను కూడా ఊహించలేదు. మీ కల నెరవేర్చడం మంగళగిరి ఎమ్మెల్యేగా నా బాధ్యత. ఇప్పుడు మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నవాళ్లంతా నావాళ్లే. కూలీనాలీ చేసి మీరు అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నారు. మీ పట్టాల కోసం నేను కేబినెట్ వరకు పోరాడి సాధించాను. దేవుడు కూడా సహకరించాడు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో నివసిస్తున్న పేదలకు మంగళగిరిలో మేం చేసిన మోడల్ ఉపయోగపడుతుంది. మే నెల నుంచి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టిసారిస్తున్నా. పార్కులు, రోడ్లు, చెరువులు, ఇతర మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని చెప్పారు. గోవిందు కుటుంబంతో మాట్లాడిన లోకేష్..ఉదయం 10.59 గంటల ముహూర్తానికి బట్టలుపెట్టి పట్టాను గోవిందు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గోవిందు కుటుంబసభ్యులు ఆప్యాయతతో ఇచ్చిన పాయసాన్ని లోకేష్ స్వీకరించి, వారితో ఫోటోలు దిగారు.













చైతన్యరథం



# చెన్నారెడ్డిని తప్పించేందుకు వైఎస్ ముఠా మారణహోమం

## 43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 5



-గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### 1989 నవంబర్ ఎన్నికల్లో టీడీపీ ఓటమి

- చెన్నారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ 181 ఎమ్మెల్యే స్థానాలు, 39 ఎంపీ స్థానాలు గెలుచుకుంది.
- టీడీపీ 71 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎంపీ సీట్లు (బొబ్బిలి, నరసాపూర్)కు పరిమితమైంది.
- ఛైర్మన్‌గా ఎన్టీఆర్, కన్వీనర్‌గా వీపీ సింగ్ ఉన్న నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- లోక్‌సభ ఎన్నికల్లో నేషనల్ ఫ్రంట్ 146 సీట్లు, బీజేపీ 86 సీట్లు, వామపక్షాలు 52 సీట్లు గెలుచుకుంది. ఈ పార్టీలన్నీ కలిసి వీపీ సింగ్ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేశాయి.
- కాంగ్రెస్ 192 సీట్లతో లోక్‌సభలో ప్రతిపక్షమైంది.
- వీపీ సింగ్ ప్రధానిగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. ఉపేంద్ర కేంద్రమంత్రి అయ్యారు.
- 1989లో టీడీపీ గెలిచివుంటే ఎన్టీఆర్ ప్రధాని అయ్యే అవకాశం ఉండేదని ఒక అభిప్రాయం ఉండేది.
- వీపీ సింగ్ మండల్ కమిషన్ సిఫారస్సుల మేరకు బీసీలకు ప్రభుత్వోద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్ కల్పించారు.
- అంబేద్కర్‌కు భారతరత్న బహూకరించారు.
- 1990లో ఉత్తరాది రాష్ట్రాలలో అద్వానీ రామజన్మభూమి రథయాత్రను ప్రారంభించారు. అక్టోబర్ 30న అయోధ్యకు చేరకముందే అద్వానీ అరెస్టుకు వీపీ సింగ్ ఆదేశించారు.
- ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. వీపీ సింగ్ 1990 నవంబర్ 7న ప్రధాని పదవికి రాజీనామా చేశారు.
- కాంగ్రెస్ మద్దతుతో చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పడింది. 5 నెలల్లోనే కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించుకోవడంతో చంద్రశేఖర్ ప్రభుత్వం పడిపోయింది.
- పార్లమెంట్ రద్దయ్యింది. మధ్యంతర ఎన్నికలు జరిగాయి.
- ఏపీలో మొదటి దశ పోలింగ్ 17 ఎంపీ స్థానాలకు 20.5.1991న జరిగాయి. ఇందులో టీడీపీ, మిత్రపక్షాలు 12 ఎంపీ స్థానాలు గెల్చుకున్నాయి.
- రెండవ దశ ఏపీ పోలింగ్ 23-27 మే 1991లో జరగాల్సి ఉంది.
- ఎల్‌టీటీఈ ఉగ్రవాదులు పెరంబదూర్‌లో రాజీవ్ గాంధీని 21.5.1991లో హత్య చేశారు. దాంతో కాంగ్రెస్ నేతలు టీడీపీ నేతలపై దాడులు చేశారు. రామకృష్ణ స్టుడియోను తగలబెట్టారు.
- రెండవ దశ పోలింగ్ 15.6.1991న జరగగా అందులో టీడీపీ 2 ఎంపీ స్థానాలే గెలిచింది.
- లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. పీవీ నరసింహారావు ప్రధాని అయ్యారు. ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

### చెన్నారెడ్డిని సీఎంగా తొలగించుటకు మత మారణహోమం చేసిన వైఎస్ ముఠా

- చెన్నారెడ్డిని సీఎం కుర్చీనుండి తొలగించడానికి 1990 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో మతకల్లోలాలు సృష్టించారు. ఇందులో 100 మంది ప్రాణాలు పోయాయి. షాపులు లూటీ చేయబడ్డాయి. కర్ఫ్యూ విధించారు.
- కడపకు చెందిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఠా హైదరాబాద్ మత మారణ హోమానికి కారణమని చెన్నారెడ్డి వర్గం ఆరోపించింది.
- 16.12.1990న సీఎంగా చెన్నారెడ్డి రాజీనామా చేశారు. అదేరోజు నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.
- జనార్ధనరెడ్డి రేషన్ బియ్యం కోటా 25 కేజీల నుంచి 16 కేజీలకు తగ్గించారు.
- 12 మెడికల్, 8 డెంటల్ కాలేజీలు మంజూరు చేశారు. తనకొక మెడికల్ కాలేజీని కేటాయించుకున్నారు. 50 శాతం మేనేజ్‌మెంట్ కోటా పెట్టారు. దానికి ప్రభుత్వ భూమి 70 ఎకరాలు కేటాయించుకున్నారు. దీంతో విద్యార్థులు ఆందోళనలు చేశారు. హైకోర్టు కూడా దీన్ని తప్పుపట్టింది. జనార్ధనరెడ్డికి ధనార్జనరెడ్డి అని పేరుపడింది.
- జనార్ధనరెడ్డిని తొలగించి విజయభాస్కరరెడ్డిని సీఎంగా చేశారు.
- రాష్ట్రంలో రోశమ్మ నాయకత్వంలో నెల్లూరు జిల్లాలో మద్యనిషేధ ఉద్యమం జరిగింది.

### 1989-94 మధ్య ప్రతిపక్షంగా తీవ్ర దాడులను ఎదుర్కొన్న టీడీపీ

- 7.8.1993న టీడీపీ ఎమ్మెల్యే శివారెడ్డి హత్యకు గురయ్యారు. రాజ్‌భవన్‌కు పార్థివ దేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి కాంగ్రెస్ హత్యా రాజకీయాల్ని ఎక్స్‌పోజ్ చేశారు.
- రాజీవ్ గాంధీ హత్య నేపథ్యాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ ఎన్టీఆర్‌తోపాటు టీడీపీ నేతలపై దాడులు చేశారు.
- అసెంబ్లీలోకి కాంగ్రెస్ గూండాలు ప్రవేశించి దాడులకు ప్రయత్నించారు.
- రామకృష్ణా థియేటర్స్‌పై దాడులు చేశారు.
- దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ టాంక్ బండ్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం వద్ద మూడు రోజులపాటు నిరాహార దీక్ష చేశారు.
- 1989-94 మధ్య చంద్రబాబు పార్టీ కో-ఆర్డినేటర్‌గా సమర్థవంతంగా పోరాటాలు నిర్వహించారు.
- ఎమ్మెల్యే శివారెడ్డి హత్యపై జ్యుడీషియల్ విచారణ కోరుతూ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద ధర్నా చేశారు. వారిని సస్పెండ్ చేశారు.
- స్పీకర్ పోడియం వద్ద ధర్నాలో కాకుండా ఎన్టీఆర్ తన సీటులోనే ఉన్నా ఎన్టీఆర్‌ను కూడా సస్పెండ్ చేశారు.
- అసెంబ్లీలో తన సీటులో కూర్చొని ఉన్న ఎన్టీఆర్‌ను పరుష పదజాలంతో దూషించారు. ప్రజా సమస్యలు చర్చించకుండా దౌర్జన్యకరంగా వ్యవహరిస్తున్న ఈ సభనుంచి ఎన్టీఆర్ వాకౌంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమున్నంత వరకు అసెంబ్లీలో అడుగు పెట్టనని ఎన్టీఆర్ ప్రతిజ్ఞ చేశారు.
- ఆగస్టు 1993నుండి డిసెంబర్ 1994 ఎన్నికలు జరిగే వరకు చంద్రబాబు అసెంబ్లీలో ఎన్టీఆర్ లేని కొరతను పూరించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీశారు.

### 1994 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం

- 1994 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీడీపీ 219 స్థానాలలోను, మిత్రపక్షాలైన సీపీఐ 19స్థానాలలో, సీపీఎం 15స్థానాలలో మొత్తం 253 స్థానాలలో ఘనవిజయం సాధించడమైంది.
- లాల్ బహుదూర్ స్టేడియంలో ఎన్టీఆర్ సీఎంగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేశారు.
- చంద్రబాబు రెవెన్యూ అండ్ ఫైనాన్స్ మినిస్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. తన విధులు సమర్థవంతంగా నిర్వహించారు.
- ఎన్టీఆర్ వయసు 70ఏళ్లు పైబడ్డాయి. గుండె ఆపరేషన్ జరిగింది. ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్న స్థితిని ఉపయోగించుకొని లక్ష్మీపార్వతి రాజ్యాంగేతర శక్తిగా మారింది.
- డీఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని బలహీనపరచసాగింది. పార్టీలో గ్రూపులు కట్టింది.
- లక్ష్మీ పార్వతిని ప్రభుత్వ కార్యక్రమాలకు, పార్టీకి దూరం పెట్టకపోతే తమ దారి తాము చూసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చారు.
- ఎన్టీఆర్ కన్న బిడ్డలందరూ కూడా దుష్ట శక్తి బారి నుండి తమ తండ్రిని, పార్టీని కాపాడుకోవడానికి చంద్రబాబుపై బాధ్యత పెట్టారు.
- దుష్ట శక్తి మాయనుండి ఎన్టీఆర్‌ను బయటకు తెచ్చేందుకు, ఆమెను ప్రభుత్వానికి దూరంగా పెట్టించాలనే ఆలోచనతో 158 ఎమ్మెల్యేలు, మంత్రులు వైస్‌రాయ్ హోటల్‌లో సమావేశమయ్యారు.
- ఎమ్మెల్యేల అభ్యర్థనలను ఎన్టీఆర్ అంగీకరించలేదు. ఆమె మాయలోనే ఉండి ఆమెతో కలిసి వైస్రాయ్ హోటల్ వద్దకు వచ్చారు.
- లక్ష్మీపార్వతి మరియు రౌడీగుంపు లేకుండా ఎన్టీఆర్ వైస్రాయ్ హోటల్‌కు వచ్చివుంటే అక్కడున్న పార్టీ కార్యకర్తలు, తెలుగు యువత ఆహ్వానం పలికివుండేవారు.
- లక్ష్మీపార్వతి ప్రోద్బలంతో రౌడీలు టీడీపీ కార్యకర్తలపై రాళ్లు రువ్వారు. వారు చైతన్య రథం నుండి చెప్పు విసిరారు. దాన్ని గుంపులోని వారెవరో తిరిగి విసిరారు. ఇది స్పాంటేనియస్‌గా జరిగింది. చంద్రబాబు, ఎమ్మెల్యేలు ఆ సమయంలో అక్కడ లేరు. హోటల్ రూంలకే పరిమితమయ్యారు.
- వైస్రాయ్ హెూటల్ దగ్గర జరిగిన గొడవల సమయంలో ఏం జరిగిందో ప్రత్యక్ష సాక్ష్యులుగా ఆనాటి సీపీఐ, సీపీఎం చిత్తూరు జిల్లా కార్యదర్శులైన కె నారాయణ, గురజాల మాల్యాద్రిలు ఉన్నారు.
- చంద్రబాబు ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారనే జగన్, ఆయన తండ్రి ముఠా చేసేది పచ్చి అబద్ధం మాత్రమే. అందుకు సీపీఐ, సీపీఎం చిత్తూరు జిల్లా కార్యదర్శులే పత్ర్యక్ష సాక్షులు.
- పోలీసులు అక్కడినుంచి ఎన్టీఆర్‌ను, లక్ష్మీపార్వతి ముఠాను పంపించివేశారు.
- టీడీపీ మెజారిటీ ఎమ్మెల్యేలు ఇచ్చిన అన్ని అవకాశాలను ఎన్టీఆర్ చేజార్చుకున్నారు.
- మెజార్టీ ఎమ్మెల్యేల ఒత్తిడి, ఎన్టీఆర్ కన్నబిడ్డలందరి కోరిక మేరకు పార్టీని కాపాడుకునేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్ష బాధ్యతల్ని నెత్తికెత్తుకున్నారు.
- 01.09.1995న ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేత గవర్నర్ కృష్ణకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం తరువాత చంద్రబాబు, భువనమ్మ, లోకేష్ ఎన్టీఆర్ నివాసానికి వెళ్లి ఆయన ఆశీర్వాదం కోరారు. 07.09.1995న జరిగిన అసెంబ్లీ విశ్వాస పరీక్షలో చంద్రబాబుకు అనుకూలంగా 183మంది ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు.

### 1999 సెప్టెంబర్‌లో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు

- సైకిల్ గుర్తుపై వివాదం తెచ్చారు. దానిపై కేంద్ర ఎన్నికల కమిషన్ అన్నీ పరిశీలించి చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ సైకిల్ గుర్తు కేటాయించారు.
- ఎన్టీఆర్ టీడీపీ (ఎల్‌పి), అన్నా టీడీపీ (హరికృష్ణ) పార్టీ కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి.
- లక్ష్మీపార్వతి ఎన్టీఆర్ టీడీపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 0.16 శాతం ఓట్లు వచ్చాయి. ఒక్క సీటు కూడా గెలవలేదు.
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ 33.85 శాతం ఓట్లతో 91సీట్లు గెలుచుకుంది.
- చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ 44.14 శాతం ఓట్లతో 181 సీట్లు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- చంద్రబాబు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రజలు స్వాగతించారు. అలాగే ఎన్నికల కమిషన్ చంద్రబాబును సమర్థించి సైకిల్ గుర్తు కేటాయించింది. మెజారిటీ శాసనసభ్యులు సమర్థించారు. ఎన్టీఆర్ కన్నబిడ్డలు అందరూ 1995లో చంద్రబాబును సమర్థించారు.

> **7.8.1993న టీడీపీ ఎమ్మెల్యే శివారెడ్డి హత్యకు గురయ్యారు. రాజ్‌భవన్‌కు పార్థివ దేహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి కాంగ్రెస్ హత్యా రాజకీయాల్ని టీడీపీ ఎక్స్‌పోజ్ చేసింది. అయితే, రాజీవ్ గాంధీ హత్య నేపథ్యాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ ఎన్టీఆర్‌తోపాటు టీడీపీ నేతలపై దాడులకు పాల్పడింది. అసెంబ్లీలోకి కాంగ్రెస్ గూండాలు ప్రవేశించి దాడులకు ప్రయత్నించారు. రామకృష్ణా థియేటర్స్‌పై దాడులు చేశారు. దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ టాంక్ బండ్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం వద్ద మూడు రోజులపాటు నిరాహార దీక్ష చేశారు.**



1995 సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్.

చైతన్యరథం

# పీరయ్యతో అనుబంధం వెలకట్టలేనిది

- పార్టీ కోసం చివరి వరకు శ్రమించారు
- చనిపోయినా బతికే ఉన్న సజీవుడు
- పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి
- పాల్గొన్న మంత్రులు సవిత, కొల్లు రవీంద్ర





మంగళగిరి(చైతన్యరథం): పీరయ్యతో అనుబంధం వెలకట్టలేనిదని, ఆయన సంతాప సభను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఉపాధి మండలిమాజీసభ్యులు పోతగంటి పీరయ్య సంస్మరణ సభ వీరంకి గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.సభలోవర్ల రామయ్య తోపాటు మంత్రులు సవిత,కొల్లు రవీంద్ర, నాయకులు పాల్గొన్నారు. వర్ల రామయ్య ఎక్కడో కడప జిల్లా ఓచిన్న కుటుంబంలో పుట్టిన వ్యక్తి.. పార్టీలో పెద్ద నాయకుడు, పెద్ద పదవులు అనుభవించిన వ్యక్తి కాక పోయినా ఈరోజు పెద్దఎత్తున ఈ సభ అతని పేరిట సానుభూతి తెలిపేందుకు భారీఎత్తున వచ్చారంటే సంతోషించాల్సిన విషయమన్నారు. ఆయన నడక, మాటతీరు, ప్రవర్తన, ఎదుటి వ్యక్తిని అదరించే తీరు, మాట్లాడే విధానం, మంచితనం ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. చనిపోయినా బతికే ఉన్న సజీవుడు పీరయ్య చిరంజీవిగా మనందరి మధ్యలోనే ఉన్నారని కొనియాడారు.

## పార్టీ కోసం సైనికుడిలా పనిచేశారు: సవిత, కొల్లు రవీంద్ర

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ పార్టీ కోసం ఏమి ఆశించకుండా నిరంతరం సైనికుడిలా పనిచేసిన వ్యక్తి పీరయ్య. ఆయన అకాల మరణం తమను ఎంతగానో కలచివేసింది. నేటికీ పార్టీ కార్యాలయానికి వచ్చేటప్పుడు అయన ఎక్కడోచోట ఉన్నట్లే అనిపిస్తుంది. ఉపాధిహామీ పనుల నిధులు రాబట్టడంలో ఆయన చేసిన కృషి మరువలేమని పేర్కొన్నారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి అంకితభావంతో పని వ్యక్తి పీరయ్య. అలాంటి వ్యక్తి మన మధ్య లేక పోవడం దురదృష్టకరం. పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ అన్న ఎన్టీఆర్ మీద అభిమానంతో పార్టీలో చేరారు. అనాటి నుంచి అంకిత భావంతో పనిచేశారు. పార్టీ కార్యాలయానికి ఎవరు వచ్చిన వారందరినీ అప్యాయంగా పలికరించే వ్యక్తి పీరయ్య. అలాంటి వ్యక్తిని మన మధ్య లేకపోవడం బాధకరమని నివాళులర్పించారు.

## పార్టీ కోసమే పీరయ్య పనిచేసేవారు

మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ పార్టీ కోసమే పీరయ్య నిరంతరం కృషి చేసేవారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసేవారు. అలాంటి వారు ఇప్పుడు మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. ఆయన పలకరింపులో ఉన్న అప్యాయత, ప్రేమ మరువలేనవి. పీరయ్య మరణం ఇంట్లో మనిషిని కోల్పోయిన భావం కలుగుతుందన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం పీరయ్య సేవలు వెలకట్టలేనివి. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నిరంతరం చేస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు తన వంతు సహకారం అందించిన వ్యక్తి పీరయ్య. పార్టీ కోసం పని చేసే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ కోసం ఏదైన చేసే వ్యక్తి పీరయ్య. గడిచిన నాలుగు సంవ త్సరాలుగా పీరయ్య ఏ విధంగా సేవలు అందించారో అందరికీ తెలిసిన విషయమే. ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీగా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక బిల్లుల సాధనలో వారు చేసిన కృషి.. ఒక నిబద్ధతతో 365 రోజుల్లో ఏదైన ఇబ్బంది కలిగితే తప్ప నిత్యం పని చేసేవారు. పీరయ్య కుటుంబసభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ పోతగంటి పీరయ్య లేని లోటు తీరనిదని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ బిల్లులు పెండింగ్‌లో ఉన్న సమయంలో బీద రవిచంద్ర నాయకత్వంలో ఉపాధి హామీ సాధించేందుకు కడప నుంచి మంగళగిరికి వచ్చి నిరంతరం కృషి చేశారు. అదేవిధంగా కడప జిల్లా బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగారు. ఉపాధి హామీ సభ్యులుగా ఉన్న పీరయ్యతో ఎన్నో గుర్తులు మాకు ఉన్నాయి. మరి అనాడు చంద్రబాబు ఆదేశానుసారం లోకేష్ మార్గదర్శకంలో పని చేసి ఉపాధి హామీ పనులు చేసిన వారికి రూ.4 కోట్లు ఇప్పించే టీంలో పీరయ్య ఉన్నారని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రశ్నించిన వ్యక్తి పీరయ్య అని, పార్టీ కోసం అఖరి రోజు వరకు కూడా పనిచేశారని గుర్తుచేశారు. నీరు చెట్టు ఫిర్యాదుల విభాగం కన్వీనర్ ఆళ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి పోతగంటి పీరయ్య అన్నారు. ఎన్‌ఆర్‌జీఎస్‌కు సంబంధించి అనేక మార్లు కోర్టుల చుట్టూ తిరిగి గురుమూర్తి టీం, పీరయ్య, సుభాషిణి తిరిగి 3300 కోట్లు రైతులకు ఇప్పించారు. నీరు-చెట్టులో సైతం రూ.2036 కోట్లు పెండింగ్ ఉంటే అంతకుముందు రూ.1300 కోట్లు, ఇప్పుడు మార్చి 31 నాటికి రూ.280 కోట్లు రైతులకు ఇప్పించిన విషయా న్ని గుర్తుచేశారు. పీరయ్య ఇచ్చిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత బలంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, కావలి మాజీ ఎమ్మెల్యే కృష్ణ రెడ్డి, సత్రం రామకృష్ణుడు, కట్టిపల్లి భవానీ, సాయి జనార్దన్, ప్రేరెపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, శ్రీనివాస్ యాదవ్, నందం అబద్దయ్య, చేనేత డైరెక్టర్ సింగం వెంకన్న, బీసీ జోన్-4 సభ్యులు చంద్రశేఖర్ యాదవ్, ఎంబీసీ సాధికారిక సమితి రమేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామకృష్ణ ప్రసాద్, నగరాల సాధికారిక కన్వీనర్ తిరుమలేష్, జిడుగ ఆశోక్, మచిలీపట్నం పార్లమెంటు కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, హాజి హసన్‌బా షా, పోతగంటి పీరయ్య (పీరయ్య సోదరుడు), మాజీ ఉపాధి హామీ సభ్యులు సుబ్బ రామయ్య, ఎన్‌ఆర్జీఎస్ ఫిర్యాదుల విభాగం సభ్యులు మొవ్వ సుభాషిణి, రాయన ప్రసాద్, కావులూరు రాజు, చెన్నుపాటి శ్రీధర్, పార్టీ కార్యక్తరలు తదితరులు పాల్గొన్నారు.







# హెచ్ఐవీ నియంత్రణలో ఏపీ భేష్

- న్యాకో తాజా నివేదికలో 7వ స్థానం
- ఏపీ శాక్స్‌కు మంత్రి సత్యకుమార్ అభినందన

అమరావతి(చైతన్యరథం): దేశంలో హెచ్ఐవీ నియంత్రణలో ఏపీ ఎయిడ్స్ నియం త్రణా సంస్థ 7వ స్థానానికి చేరుకుందని జాతీయ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ(నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్-ఎన్‌ఏసీవో) తాజా పనితీరు సూచీలో వెల్లడించింది. 2024 ఏప్రిల్-డిసెంబర్ మధ్య మెరుగైన పనితీరును కనబర్చడం ద్వారా 17వ ర్యాంక్ నుంచి పైకి ఎగబాకింది. హెచ్ఐవీ నియంత్రణలో ఏపీ కృషిని న్యాకో అభినందించింది. న్యాకో విడుదల చేసిన సూచీలో వివిధ ప్రమాణాల విషయంలో ఏపీ శాక్స్ సాధించిన ఫలితాలను న్యాకో వెల్లడించింది. ఈ కాలంలో ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ (టీఐ), లింక్ వర్కర్స్ స్కీం (ఎల్‌డబ్ల్యూఎస్) విషయంలో 100 శాతం ఫలితాలు సాధించిందని న్యాకో పేర్కొంది. టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ కింద ఏపీ శాక్స్ రాష్ట్ర వ్యాప్తంగా 96 ఎన్జీవోల ద్వారా మహిళా సెక్స్ వర్కర్స్ (ఎఫ్ఎస్‌డబ్ల్యు) వంటి అధిక ప్రమాదకర వ్యక్తుల సమూహాలను స్క్రీనింగ్ చేసిందని తెలిపింది. ఎయిడ్స్ ప్రభావిత వ్యక్తులు, వారికున్న పరిచయాలను గుర్తించడంతోపాటు ఎల్‌డబ్ల్యూఎస్ కింద ప్రతిజిల్లాలో 100 హైరిస్క్ గ్రామాలను గుర్తించి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి, మరింత వ్యాప్తి చెందకుండా ట్రాక్ చేయడానికి కృషి చేసిందని న్యాకో వెల్లడించింది. హై రిస్క్ గ్రూపులలో 96శాతం మందికి ఎయిడ్స్ స్క్రీనింగ్ చేసి అనంతరం చికిత్స చేపట్టినట్లు తెలిపింది. ఈ గ్రూపులలో 75శాతం మంది గర్భిణులను పరీక్షించడంతో పాటు, హై రిస్క్ గ్రూపులలో 88 శాతం మందికి సిఫిలిస్ కోసం పరీక్షలు నిర్వహించిన ట్లు కూడా వివరించింది. గతేడాది ఏప్రిల్- డిసెంబర్ మధ్యకాలంలో ఏపీ శాక్స్ 90 శాతం నిధులను ఉపయోగించుకుందని, ఇది పనితీరు ర్యాంకింగ్‌ను మెరుగుపర్చుకోవ డానికి వీలు కల్పించిందని తెలిపింది. ర్యాంకుల కేటాయింపులో హెచ్ఐవీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో చేసిన ప్రచారాన్ని కూడా న్యాకో పరిగణనలోకి తీసుకుంది. ఖైదీల స్క్రీనింగ్‌ను మెరుగుపరచడంపై ఏపీ శాక్స్ ఇప్పుడు దృష్టి సారించింది. 2004 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 2,25,000 మంది హెచ్ఐవీ బాధితులను గుర్తించారు. హెచ్ ఐవీ నియంత్రణ కోసం 2024-25 సంవత్సరానికి ఏపీ శాక్స్‌కు




రూ.127 కోట్లు న్యాకో ఇచ్చింది. లక్ష్యాలకు అనుగుణంగా వ్యాధిని నియంత్రించడంలో మంచి పనితీరు కనబర్చి నందుకు ఏపీ శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.సిరి, సిబ్బందిని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

చైతన్యరథం

# ఏపీలో ప్రకృతి వ్యవసాయం భేష్

- మంత్రి అచ్చెన్నకు కేరళ మంత్రి అభినందన
- కేరళలో 64 క్షేత్రాలలో ప్రారంభించనున్నట్లు వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): ఏపీలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయంపై ఎంతో ఆకర్షితులైనట్లు కేరళ వ్యవసాయ మంత్రి పి.ప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేరళ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా కేరళ మంత్రి మాట్లాడుతూ సుస్థిరమైన, పర్యావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇక్కడ ప్రభుత్వం ప్రకృ తి వ్యవసాయానికి సంబంధించి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. కేరళ రాష్ట్రంలో 64 గుర్తించిన క్షేత్రాలలో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ధృవీకరణ (సర్టిఫికేషన్), ట్రేసబిలిటీ చాలా ముఖ్యమైనదని అన్నారు. నాణ్యత నియంత్రణ, బాధ్యతాయుత వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఏపీ ముఖ్యమంత్రి దూరదృష్టికి అనుగుణంగా వ్యవసాయ విధానాలను అమలుచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మట్టి నమూనాల సేకరణపై అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ మట్టి ఆరోగ్యాన్ని విశ్లేషించడానికి, ప్రకృతి వ్యవసాయ విధానాలను సమర్థ వంతంగా అమలు చేయడానికి ఈ సమావేశం కీలకమైనదని తెలిపారు. కేరళలో అధికా రిక పర్యటనకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించగా అదేరోజు కేరళలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను ప్రారంభించాలని కేరళ మంత్రి ఆ శాఖ అధికారులను కోరా రు. ఈ సందర్భంగా కేరళకు చెందిన ఆర్గానిక్ అగ్రికల్చర్ కళాశాల హెడ్ అపర్ణ.బి మాట్లాడుతూ వెల్లయాని వ్యవసాయ కళాశాలలో ప్రకృతి వ్యవసాయంపై పీజీ డిప్లొమా కోర్సు ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ చర్య స్థిరమైన వ్యవసాయానికి విద్యా పరంగా బలమైన పునాది వేయడానికి తోడ్పడుతుందన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ మాట్లాడుతూ ప్రకృతి అనుకూలమైన వ్యవసాయ విధానాలను అమలుచేయడంలో ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను వివరించారు. ఇటీవల జరిగిన దావో సదస్సు సందర్భంగా చంద్రబాబు రైతు-శాస్త్రవేత్త కోర్సు గురించి చర్చించిన విషయం పంచుకున్నారు. ఈ కార్యక్రమం రైతులు, శాస్త్రీయ పరిశోధనల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ సమా వేశం లో కేరళ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రాం వెంకటరమణ, అదనపు డైరెక్టర్ థామస్ శామ్యూ ల్, కీలక అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చంద్రబాబు కృషి

- చట్ట సవరణ బిల్లులో మూడు ప్రతిపాదనలు
- మైనార్టీలపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు
- ఆ పార్టీ ఎంపీలు బిల్లుపై నోరు మెదపలేదు
- గత ప్రభుత్వంలో ముస్లింలకు తీరని అన్యాయం
- వక్ఫ్ భూములు పెద్దఎత్తున అన్యాక్రాంతం
- వైసీపీ నేతలు చౌకబారు విమర్శలు మానుకోవాలి
- ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ హితవు



మంగళగిరి(చైతన్యరథం): వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చంద్రబాబు ఒక స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. రాష్ట్రంలో ముస్లింల రక్షణ, వారి అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా అధి కారంలో ఉన్నా లేకున్నా ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా వారి అభ్యున్నతికి పనిచేస్తుందని తెలిపారు. ముస్లింల మనోభావాలకు పెద్దపీట వేసేలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కృషిచేస్తుందని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, ప్రస్తుతం రాష్ట్రంలో కానీ ముస్లింల అభివృద్ధి కోసం బాటలు వేసిన నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు లోని అభ్యంతరాలను నిర్మొహమాటంగా జాయింట్ పార్లమెంట్ యాక్షన్ కమిటీకి సిఫా ర్సు చేయాల్సిన బాధ్యతను పార్టీ తన భుజస్కందాలపై వేసుకుంది. ఈ విషయంలో టీడీపీ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న విషయాన్ని ముస్లిం సమాజం ఆలోచించాలని కోరారు. దేశంలోని ఏ ప్రభుత్వం ఏ పార్టీ తీసుకోని విధంగా టీడీపీ ఈ ప్రతిపాదనలను పెట్టింది. ముస్లింల పక్షపాతి అని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ఎందుకు ప్రతిపాదనలు చేయలేదు? అని ప్రశ్నించారు. దేశంలో కీలకమైన బిల్లుపై చర్చ జరుగుతుంటే వైసీపీకి చెందిన ఒక్క పార్లమెంట్ సభ్యుడు కూడా నోరు మెదపలేదు. నిజంగా వారిపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో ఎందుకు వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై మాట్లాడలేదు? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ ఆస్తులు ఎక్కడ చూసి నా అన్యాక్రాంతం అయ్యాయి. ఆస్తుల పరిరక్షణకు లీగల్ టీంని ఏర్పాటు చేయలేదు. నేడు వక్ఫ్ ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుకునే కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు చేస్తే.. ఉన్న కంటినే పొడిచే కార్యక్రమం జగన్ పాలనలో జరిగిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అతిపెద్ద హజ్ హౌస్‌ను హైదరాబాద్‌లో నిర్మించారు. 2014లో హజ్ యాత్రికుల కోసం కడపలో హజ్ హౌస్‌ను రూ.13 కోట్లతో నిర్మించి 80 శాతం పనులు పూర్తి చేశారు. విజయవాడలో రూ.23 కోట్లతో హౌజ్ హౌస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కానీ జగన్‌రెడ్డి అధికారం లోకి వచ్చాక ఈ రెండింటిని నాశనం చేశాడు. ఐదేళ్ల పాలనలో హౌజ్‌హౌస్‌ల నిర్మాణానికి నిధులు కేటాయించకుండా ముస్లింలకు ద్రోహం చేశాడు. టీడీపీ 10 లక్షల కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేస్తే జగన్‌రెడ్డి వచ్చాక ఈ పథకాన్ని రద్దు చేశా డు. దేశంలోనే తొలిసారిగా ముస్లిం సంక్షేమం కోసం 1985లో అన్న ఎన్టీఆర్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ముస్లింల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ మౌజన్ ఇమాములకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్ర మాన్ని కూడా ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయమేనని గుర్తుచేశా రు. జగన్‌రెడ్డి జీఓ 43 పేరుతో వక్ఫ్ బోర్డును వివాదాస్పదం చేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ జీవో రద్దు చేసి కొత్త వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేసింది. ముఖ్యంగా 32 అపరిష్కృత కేసులను ఈ బోర్డు ఏర్పాటు చేసిన తర్వాత పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో ముస్లింల పక్షపాతిగా సీఎం చంద్ర బాబు తన వైఖరి స్పష్టంగా చెప్పారు. బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారు. వక్ఫ్ బిల్లుపై ముస్లింలకు స్పష్టమైన విధానాన్ని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 65 వేల ఎకరాలు వక్ఫ్ భూముల్లో 50 శాతం అన్యాక్రాంతం అయ్యాయి. మిగతా 35 వేల ఎకరాలను కాపాడుకోవడానికి దాదాపు రూ.8 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 3,500 ఎకరాల వక్ఫ్ ఆస్తులను డిజిటైజేషన్ చేశారు. అంతేకాకుం డా ఎక్కడాలేని విధంగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన లీగల్ టీంని ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవుపలికారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో చోరీ జరగలేదు

**- ఎమ్మెల్సీ బి.టి.నాయుడు**

మంగళగిరి(చైతన్యరథం): అసెంబ్లీ ప్రాంగణం లో బుధవారం తన ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కొంత డబ్బు పోయినట్లుగా వచ్చిన వార్తల్లో నిజం లేదని ఎమ్మెల్సీ బి.టి.నాయుడు ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు. శాసన సభ ప్రాంగణంలో ఏ విధమైన చోరీ జరగలేదు. తన ప్రమాణ స్వీకారం అనంతరం బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేసిన విందులో బయట వ్యక్తులు కూడా రావడం వల్ల జనసందోహంలో గుర్తుతెలియని వ్యక్తులు తన గన్‌మెన్ వద్ద చేతి ఖర్చుల కోసం ఉంచుకున్న డబ్బులో కొంత చోరీ చేశారని చెప్పారు. అసెంబ్లీలో చోరీ జరిగినట్లు వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవ మని తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఏ విధమైన చోరీ జరగలేదని మరో సారి పత్రికా ముఖంగా ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు.

# పెద్దిరెడ్డి బంధువుల భూకబ్జా

- ప్రశ్నిస్తే రౌడీలను పెట్టి దాడి చేయించారు
- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- ప్రజావినతుల్లో బాధితురాలు కె.దొడ్డమ్మ ఆవేదన
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ నాయుడు, బంగార్రాజు



మంగళగిరి(చైతన్యరథం): ఎస్సీ మాలలమైన తమ భూములను ఆక్రమించుకుని పట్టాలు తెచ్చుకుని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బంధువులు రౌడీలతో దాడి చేయించారని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కె.సి.పల్లి పంచాయతీకి చెందిన కె.దొడ్డమ్మ ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురు వారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం లో నేతల ముందు తన సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్‌కు చెప్పినా తమకు న్యాయం జరగలేదని..తమను కొట్టిన పెద్దిరెడ్డి బంధు వులు ఎమ్.శ్రీనివాసులరెడ్డి,ఎం.వెంకటరమణారెడ్డి, రాజారెడ్డి, రవికుమార్‌రెడ్డి గురునాథ్‌రెడ్డిలపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఎమ్మె ల్సీ బీటీ నాయుడు, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు అర్జీలు స్వీకరించారు.

– తల్లిదండ్రులు లేని తనను నమ్మించి నాని అనే వ్యక్తి మోసం చేసి పెళ్లి చేసు కోవడమే కాక తన వద్ద ఉన్న బంగారం, డబ్బులు తీసుకుని తనను, తన తమ్ముడిని చంపేందుకు యత్నిస్తున్నాడని గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసుస్టేషన్ పరిధికి చెందిన బాలిక ఫిర్యాదు చేసింది. పోలీసుస్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపింది. తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరింది.

– దేవాదాయ శాఖకు సంబంధం లేకపోయినా తమ భూమిని దేవాదాయ శాఖ భూమిగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారని కర్నూలు జిల్లా దేవనకొండ మండ లం కుం కనూరు గ్రామానికి చెందిన వలగొండ లింగమూర్తి తెలిపారు. అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చాడు.

– జిల్లాలో నిరుపయోగంగా ఉన్న ధోబీఘాట్లకు మరమ్మతులు చేసి రజకులకు సాయం చేయాలని కడప జిల్లాకు చెందిన రజక సంఘం నాయకులు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

– గత ప్రభుత్వంలో వరదల్లో పంట పూర్తిగా దెబ్బతిని రూ.2 కోట్ల వరకు నష్టం వచ్చిందని, టీడీపీ కార్యకర్త కావడంతో తనకు తప్ప గ్రామంలోని వారందరికీ పంట నష్టపరిహారం ఇచ్చారని కృష్ణాజిల్లా తోట్లవల్లూరుమండలం చాగంటిపాడు గ్రామానికి చెందిన కళ్ళం శ్రీనివాసరెడ్డి తెలిపాడు. గత ప్రభుత్వం ఎకరా పసుపు పంటకు రూ.92 వేల పరిహారం ప్రకటించి ఇచ్చిందని.. దాని ప్రకారం తనకు 60 ఎకరాల పసుపు పంట నష్టానికి పరిహారం అందాల్సి ఉందని.. ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

– దివ్యాంగుడినైన తన ప్రమేయం లేకుండా తమ భూమి 12 ఎకరాలను తన కుటుంబసభ్యులే అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని తనకు బతకడానికి ఆధారం లేకుండా చేస్తున్నారని నెల్లూరు జిల్లా కొండాపురం మండలం ఇస్కపాలెం గ్రామానికి చెందిన బొల్లినేని మహేంద్రబాబు ఫిర్యాదు చేశాడు. తనకు భార్య, కుమార్తె ఉన్నా రని.. దయచేసి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– పూర్వం నుంచి ఉన్న దారిగుండా తమను చేలోకి వెళ్లకుండా వైసీపీ నేతలు అడ్డుకుంటూ ఇబ్బంది పెడుతున్నారని ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం నాయు డుపల్లె గ్రామానికి చెందిన హనుమమ్మ ఫిర్యాదు చేసింది. అధికారులు తమ చేనుకు దారి సమస్యను పరిష్కరించాలని వేడుకుంది.

– గత ప్రభుత్వం రీ సర్వే చేయక ముందు వరకు తమ భూమి ఆన్‌లైన్‌లో సక్రమంగా ఉందని.. రీ సర్వే పేరుతో తమ భూమిని తగ్గించి చూపుతున్నారని ఏలూరు జిల్లా నూజివీడు మండలం రామన్నగూడెంకు చెందిన పసుపులేటి సాంబ య్య ఫిర్యాదు చేశాడు. తమ భూమి రెండు ఎకరాలను ఆన్‌లైన్‌లో ఉండేలా చూడాల ని విజ్ఞప్తి చేశాడు.













# కోకో రైతులకు గిట్టుబాటు ధర రావాలి

**- సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): రైతులు పండించిన కోకో పంటకు గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రేడర్స్, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులకు వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కోకో పండిస్తున్న రైతుల సమస్యలు, వాటి పరిష్కరాల కోసం గురువారం మంత్రి మండలి సమావేశం అనంతరం సచివాలయంలో రైతులు, ఉద్యానశాఖ అధికారులు, ట్రేడర్స్, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వచ్చే ఈ నెల 7వ తేదీ నాటికి ధరల విషయంలో తమ నిర్ణయాలు చెప్పాలని, ట్రేడర్స్, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. నాణ్యత కలిగిన కోకో పంటకు అంతర్జాతీయ ధరలకు సమానంగా ధరలు ఉండాలన్నారు. ట్రేడర్స్, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులకు 25 సంవత్సరాలగా లేని క్వాలిటీ, గ్రేడ్ ఇష్యూ ఇప్పుడు ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. ఇటు రైతులకు, అటు ట్రేడర్స్, కోకో ప్రాసెసింగ్ ప్రతినిధులకు న్యాయం చేకూరే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. రాష్ట్రంలో ఏలూరు జిల్లాలో అధికంగా కోకో పంట



పండిస్తున్నారన్నారు. కోకో ధరలను స్థిరంగా ఉంచడానికి, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి రైతులకు నష్టం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోకో సాగును ప్రోత్సహిస్తూ, మెరుగైన సేకరణ, ప్రాసెసింగ్ పద్ధతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొబ్బరి తోటల్లో మాత్రమే కాకుండా ఆయిల్ పామ్, జీడీమామిడి తోటల్లో కూడా కోకో సాగు చేయవచ్చునన్నారు. ప్రధానంగా స్థానిక మార్కెట్‌లోని కొన్ని కంపెనీల గుత్తాధిపత్య పద్ధతుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్ ధరలు పెరుగుతున్నాయన్నారు. తాజా గింజల (సీజన్ క్రాప్) ధరల విషయంలో ఈ నెల 7వ తేదీ లోపు నిర్ణయం చెప్పాలని కోకో ప్రాసెసింగ్ కంపెనీలను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఆఫ్ సీజన్ కోకో బీన్స్‌కు ఎంత ధర చెలిస్తారో కూడా వెంటనే చెప్పాలని ఆదేశించారు. కోకోలో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, శిక్షణ కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎక్స్ - ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బీ రాజశేఖర్, డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ డా. కే శ్రీనివాసులు, ఉద్యానశాఖ అదనపు సంచాలకులు, జిల్లా ఉద్యానాధికారులు, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన కోకో రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బుడమేరు గండ్ల పూడ్చివేతకు త్వరలో టెండర్లు

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల వెల్లడి - బుడమేరు ఆధునికీకరణపై అధికారులతో సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): బుడమేరు గండ్ల పూడ్చివేతకు త్వరలో టెండర్లు పిలుస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుడమేరు ఆధునీకరణకు సంబంధించి గురువారం అమరావతిలోని సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది బుడమేరుకు పడిన 3 గండ్ల మరమ్మత్తుల కోసం కేబినెట్ ఆమోదించిన రూ.39.05 కోట్లతో, త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత టీడీపీ హాయాంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కులకు పెంచేలా రూ.464 కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు పూర్తి చేసిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు డైవర్షన్ ఛానల్ విస్తరణకు నిధులు ఉన్నా, మిగిలిన 20శాతం పనులు చేయలేదని ఆయన విమర్శించారు. ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యాన్ని 37,500 క్యూసెక్కుల వరద నీటిని తీసుకెళ్లేలా పెంచి, పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచే ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి తగు సూచనలు ఇచ్చారు. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్‌ను కూడా 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలు, ప్రణాళికలపై చర్చించారు. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద, కేంద్ర సాయంతో ముందుకు వెళ్ళే ప్రతిపాదనపై కూడా క్షుణ్ణంగా సమీక్షించారు. మున్సిపల్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖల్ని సమన్వయం చేసి సదరు ప్రతిపాదన ముఖ్యమంత్రి ముందు ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జీ సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, సీఈలు, ఎస్ఈలు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టొద్దు

**- జగన్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హితవు**

అనంతపురం (చైతన్యరథం): ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టేందుకే జగన్‌రెడ్డికి అనంతపురం జిల్లాకు వస్తున్నాడని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో జగన్ రెడ్డి కూడా పాత్ర ఉందన్నారు. ఈ కేసులో గతంలో జగన్‌ని కూడా సీబీఐ విచారించిందని గుర్తు చేశారు. అనంతపురంలో గురువారం ఆమె మాట్లాడుతూ నేడు టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలన్నారు. సూట్ కేస్ బాంబు ఎవరు పెట్టారో కూడా చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరులు తమ స్వార్థం కోసం ఫ్యాక్షన్ని రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దలచెరువు సూరి కుటుంబాలను ఇందులోకి లాగుతున్నారు. ఆ ఉచ్చులో పడొద్దని గంగుల భానుమతి, కనుముక్కల ఉమాకు విజ్ఞప్తి చేస్తున్నా. ఫ్యాక్షన్ కారణంగా మన మూడు కుటుంబాలు నష్టపోయాయి. మన కుటుంబాలు దాని నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టింది. ప్రశాంతంగా ఉన్న సమయంలో తోపుదుర్తి సోదరులు మళ్ళీ ఇందులోకి లాగుతున్నారు. వారి మాటలు నమ్మి.... ఈ కుట్రలో భాగస్వామ్యం కావద్దు. ఫ్యాక్షన్ ని రెచ్చగొట్టి చలి కాచుకోవాలని తోపుదుర్తి సోదరులు చూస్తున్నారు.



పాపంపేటలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఇళ్లు కూల్చివేశారు. ఇది జరిగిన మూడు రోజుల తర్వాత బాధితులను రెచ్చగొడుతున్నారు. మా కుటుంబం ఇచ్చే కుటుంబం కానీ తీసుకునేది కాదు. ఎంపీపీ ఎన్నిక విషయంలో నేను జోక్యం చేసుకోలేదు. అలా చేసుకొని ఉంటే రామగిరి ఎంపీపీ పదవి కచ్చితంగా టీడీపీ వశం అయ్యేది. వారి ఎంపీటీసీల మీద నమ్మకం లేకనే క్యాంపులకు తరలించారు. గతంలో తోపుదుర్తి చందు.. చంద్రబాబు, లోకేష్ లపై ఎలా మాట్లాడారో అంతా చూశారు. ఇప్పుడు కేసుల భయంతో గారు అని సంబోధిస్తున్నారు. తోపుదుర్తి సోదరులు ఏది చెబితే అదే జగన్ మాట్లాడుతున్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన జగన్ వాస్తవాలు తెలుసుకోవాలి. జగన్ కి శుక్రవారం కలిసి వచ్చినట్టుంది. అందుకే శుక్రవారం పాపిరెడ్డిపల్లికి వస్తానంటున్నారు. తన సూట్ కేసులో కొన్ని బట్టలు ఎక్కువగా తీసుకొని రావాలి. ఇక్కడ లింగమయ్యతో పాటు మీ పార్టీ బాధితులు చాలామందిని కూడా పరామర్శించాలి. తోపుదుర్తి సోదరుల వల్ల ఐదేళ్లలో మీ పార్టీ వారు కూడా చాలామంది నష్టపోయారు. వారిని కూడా మీరు పరామర్శిస్తే బాగుంటుంది. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో జగన్ వచ్చి ఫ్యాక్షన్ చిచ్చు రగిలించవద్దని సునీత హితవు పలికారు.

# బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందే

**- రాష్ట్రాన్ని నాటు సారా రహితంగా మారుద్దాం**
**- నూతన మద్యం డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**- ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని నాటు సారా రహితంగా తయారు చేయడమే లక్ష్యంగా రూపొందించిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారుల్ని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్లో ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నూతన బ్రాండ్ల పరిచయం, ఎమ్మార్పీ ఉల్లంఘనలు, డీ అడిక్షన్ కేంద్రాలు, నీరా సొసైటీలు, బెల్టు షాపుల కట్టడిపై అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సారా రహిత రాష్ట్రం లక్ష్యంగా రూపొందించిన నవోదయం 2.0లో భాగంగా తొలిదశలో సారా ప్రభావిత గ్రామాలను గుర్తించడం, రెండో దశలో బైండోవర్ చేయడం, మూడో దశలో కేసులు పెట్టడం, నాలుగో దశలో సారా రహిత గ్రామాలుగా ప్రకటించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా మార్చాలన్నారు. అదే సమయంలో టెక్కలి, గుడివాడలో నూతన మద్యం డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. టెండర్ కమిటీ సూచనలపైనా కీలక ఆదేశాలిచ్చారు. వీలైనంత త్వరగా మైక్రో బ్రీవరీ పాలసీ సిద్ధం చేయాలని సూచించారు. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనలు, సమయపాలన పాటించకపోవడం, బెల్టు షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మేరకు కంట్రోల్ రూం వ్యవస్థను పటిష్టపరచాలని, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డీ అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటుతో పాటు పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధ్యయనం చేసి నివేదిక అందించాలన్నారు. ఎక్సైజ్ వ్యవస్థ పనితీరుపై ఈనెల 9న తిరుపతిలో రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ అధికారుల సమీక్షా సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు. అదే సమయంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఏర్పాటు చేసిన నూతన మద్యం డిపోలను ఈ నెల 10న ఆవిష్కరించనున్నారు. నీరా సొసైటీల ఏర్పాటు, తాటి ఉత్పత్తుల అభివృద్ధిపై కమిటీ ఏర్పాటు చేసి పొరుగు రాష్ట్రాల్లోని స్థితి గతులపై అధ్యయనం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంచడంతో పాటుగా, మద్యం అక్రమాలను పూర్తిగా నిర్మూలించాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, అడిషనల్ కమిషనర్ దేవకుమార్, ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి - పళని మధ్య ఆర్టీసీ సర్వీసు

## - బస్సు సర్వీసు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రవాణా మంత్రి మండిపల్లి

మంగళగిరి (చైతన్యరథం): తిరుపతి-పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం ప్రారంభించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో షష్ఠ షణ్ముఖ యాత్ర చేపట్టానన్నారు. యాత్రలో భాగంగా పళని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నాను. ఈ సందర్భంగా అక్కడి భక్తులు పళని నుంచి తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని, రెండు, మూడు బస్సులు మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు తమిళనాడు స్టేట్ కందన్ ఛారిటబుల్ ట్రస్ట్, పళని టౌన్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు బాలాజీ, సుబ్రహ్మణ్యం వినతి పత్రం అందించారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగా... ఆ మురగన్ ఆశీస్సులతో అరగంటలోనే అనుమతి లభించిందని పవన్ తెలిపారు.



### 505 కిలోమీటర్లు... 680 రూపాయలు

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, పళని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో తిరుపతి-పళని మధ్య రెండు లగ్జరీ బస్సులతో సర్వీసులు ప్రారంభించాం. తిరుపతి నుంచి పళనికి, పళని నుంచి తిరుపతికి ఒకే సమయంలో ఈ రెండు బస్సులు మొదలవుతాయి. 505 కిలోమీటర్ల ఈ ప్రయాణం దాదాపు 11గంటలపాటు సాగుతుంది.తిరుపతి నుంచి రాత్రి 8 గంటల సమయంలో ప్రారంభమయ్యే బస్సు చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా మరుసటి రోజు ఉదయం 7గంటల సమయంలో పళని చేరు కుంటుం ది. అలాగే పళని నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు తిరుపతికి ఉదయం 7 గంటల సమయంలో చేరుకుంటుంది. భద్రతతో కూడిన ప్రయాణం ఇవ్వాలని ఈ సర్వీసులను ప్రారం భించాం. పెద్దలకు రూ. 680, చిన్నపిల్లలకు రూ. 380 గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఇది కలియుగ దైవం వెంకన్న భక్తులకు, అలాగే మురగన్‌ను ఆరాధించే భక్తులకు అనుసంధానంగా నిలుస్తుందని పవన్ అన్నారు.

### భక్తుల అభీష్టం మేరకే: మంత్రి మండిపల్లి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి - పళని రెండు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు.. ఈ రెండు క్షేత్రాలను కలుపుతూ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. భక్తుల అభీష్టం మేరకు ఈ సర్వీసును అందించడం వల్ల అందరికీ ఉపయోగంగా ఉంటుంది. రెండు రాష్ట్రాల భక్తుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటుకు ఇది బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.



# దేవాదాయమంత్రి ఆనంతో పర్యాటక మంత్రి కందుల భేటీ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ టూరిజం రంగంలో తీసుకోవాల్సిన చర్యలు, మరియు ప్రభుత్వ విధానాలపై ఇద్దరు మంత్రులు సంప్రదింపులు జరిపారు. అలాగే, పరస్పర సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## - మద్యం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

అమరావతి (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం గురువారం డిస్మిస్ చేసింది. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనను అరెస్టు చేస్తారనే అనే భయంతో ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేపట్టింది. ఇష్టం వచ్చిన వారికి టెండర్లు కేటాయించింది. అలాగే వైసీపీ నేతలే మద్యం తయారు చేసి షాపులకు తరలించి వేల కోట్లు గడించారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిపై కేసు నమోదైంది. అయితే విచారణ సందర్భంగా వాసుదేవరెడ్డి ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ భయంతోనే వైసీపీ ఎంపీ హైకోర్టును ఆశ్రయించారు.

# దేశ రాజకీయ శబ్దార్థ చంద్రిక చంద్రబాబు

భారతదేశంలో ప్రజా పరిపాలన విధానాలు, పాలన సంస్కరణలు వంటి విషయా లకు వస్తే దేశాన్ని, దేశంలోని రాష్ట్రాలను రంజింపజేసే, ఉత్తమ పరిపాలన అందించే దిశలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే పది అడుగులు ముందుకు వేస్తోంది. పురాతనమైన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ప్రజా సంస్కరణల విషయంలో ఏనాడో వెనుకబడి పోయింది. రాష్ట్ర రాజకీయాలలో ఐదు దశాబ్దాలుగా తనదైన ఉనికి కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ పరిణితి, పరపతి ఉన్నప్పటికీ ఏనాడూ కేంద్రస్థాయిలో నాయకుడి గా ఉండాలని తపించలేదు. అయితే కేంద్రంలో ఒక బలమైన సునామీగా నిలబడి కేంద్ర స్థాయి కూటమికి వెలకట్టలేని ధైర్యాన్ని ఇచ్చారు. భారతదేశ రాజకీయాలలో అనేకమంది ముఖ్యమంత్రులు కేంద్రానికి వెళ్లి ప్రధాన మంత్రులు కావాలని ప్రయత్నించి విఫలమై చివరకు తమ రాష్ట్రాలలో కూడా అత్యంత దారుణంగా వైఫల్యానికి గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఉత్తర, దక్షిణ రాష్ట్రాలలో పశ్చిమబెంగాల్ మొదలుకొని తమిళనాడు వరకు ముఖ్యమంత్రులు కేంద్రంలో పాగా వేయాలని ప్రయత్నించి వికటించి చివరకు సొంత రాష్ట్రాలలో కూడా నామరూపాలు లేకుండా పోయారు. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కీలకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఒక్కరు మాత్రమే రాష్ట్ర, కేంద్ర రాజకీయాలలో క్రియాశీలకమైన నాయకుడిగా సత్తా చాటుతు న్నారు.

1996 యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటుతో హెచ్‌డి దేవేగౌడను ప్రధానమం త్రిగా నిలబెట్టడంలో చంద్రబాబు కీలకపాత్ర వహించారు. ఆ తర్వాత ఐ.కె.గుజ్రాల్‌ను ప్రధానమంత్రి చేయడంలో చంద్రబాబుదే ప్రధాన నిర్ణయం. 1999లో ఎన్డీఏ ప్రభుత్వానికి చంద్రబాబు సారథ్యంలోని ఎంపీలే కీలక మద్దతుగా నిలిచారు. వాజపేయి ప్రభుత్వ స్థిర పాలనకు చంద్రబాబు గీటురాయిగా నిలిచారు. 2002లో భారత రాష్ట్రపతి ఎన్నికలలో ఏపీజే అబ్దుల్ కలాంకు మద్దతు ఇవ్వడంలో చంద్రబాబు కీలకంగా నిలిచారు. అయితే ఇంతకుముందు దశాబ్దం క్రితం జరిగిన ముఖ్యమైన సంఘటన ఒకటి గుర్తుచేసుకోవాలి. ఉత్తరప్రదేశ్ నుంచి ములాయం సింగ్ యాదవ్ కేంద్రానికి ప్రత్యామ్నాయంగా మూడవ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించారు. అయితే చంద్రబాబు వంటి కీలకమైన నాయకులు మద్దతు ఇవ్వకపోవడంతో ఆ ఫ్రంట్ ప్రయత్నాలు విఫలమయ్యాయి. ములాయంసింగ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ నుంచి 2003లో ముఖ్యమంత్రి అయినప్పటికీ 2007లో ఘోర పరాజయంతో వెనుదిరిగి వెళ్లాల్సి వచ్చింది. కర్ణాటక నుంచి కీలకమైన నేతలుగా ఎదిగిన వారిలో దేవెగౌడ ప్రముఖులు. ఈయన 1996లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రధానమంత్రి అయ్యారు. జాతీయ స్థాయిలో ప్రధానిగా పదవి పోగొట్టుకున్న తర్వాత రాష్ట్రంలో చివరకు ప్రాబల్యాన్ని కూడా కోల్పోయారు. 1999లో ఎన్ని రాజకీయాలు చేసినా ముఖ్యమంత్రి కాలేకపోయారు. ఆ తర్వాత కర్ణాటకలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన కుమారస్వామి 2006, 2018 లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ పరిపాలనా వైఫల్యంతో రాజకీయాల నుంచి వైదొలగా ల్సి వచ్చింది. కేంద్ర రాజకీయాలలో కీలకంగా నిలబడాలని కలలు కన్న ఉత్తర్‌ప్రదేశ్ కీలక నేత మాయావతి 2009లో దేశస్థాయిలోనే తొలి దళిత మహిళా మంత్రిగా నిలబడాలని చేసిన యత్నాలు ఫలించలేదు. ఆమె ఉత్తరప్రదేశ్ సంస్కరణలపై దృష్టి తగ్గించి కేంద్ర రాజకీయ నాయకత్వం కోసం పాకులాడి తన ఉనికినే కోల్పోయారు. పర్యవసా నంగా 2012, 2014, 2017, 2019 ఎన్నికల్లో వరుస పరాజయాలతో ప్రాధాన్యత కోల్పోయారు. ఇదే వరుసలోకి వస్తే కేంద్రంలో అధికారం కోసం రాష్ట్రంలో భవిష్యత్తునే కోల్పోయిన నేతగా కేసీఆర్‌ను చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో సాధించిన విజయంతో ఒక చిటికెలుక కొండను ఢీకొనాలని ప్రయత్నించింది. ఎవడో చెప్పిన మాటలు నమ్మి టీఆర్ ఎస్‌ను బీఆర్ఎస్‌గా అనే జాతీయ స్థాయి పార్టీని ఏర్పాటు చేసి నిట్ట నిలువునా మునిగి పోయాడు. కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలన్నీ తనకు మద్దతిస్తాయని నమ్మి 2018లో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. 2022లో భారత రాష్ట్ర సమితి పేరుతో తన పార్టీ పేరును మార్చేశాడు. తెలంగాణ ప్రజలు చంద్రశేఖర రావు చేసిన ఈ పిచ్చి పనిని సమర్థించలేకపోవడంతో, చివరకు రాష్ట్రంలో అత్యంత దారుణమైన వైఫల్యంతో ప్రతిపక్షంలో కూర్చుండి పోయాడు. తను పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఒక నియోజకవర్గ నుంచి ఓడిపోవలసి వచ్చింది. ఏతావాతా తేల్చేదేమంటే, తెలుగులో శతక కర్త వేమన చెప్పిన పద్యాన్ని రాజకీయ నేతలు అన్వయించుకోవాల్సి ఉంటుంది. "అలవి గాని చోట అధికుల మన రాదు, కొంచెం ముందుటెల్ల కొదువ గాదు, కొండ అద్దమందు కొంచమై ఉండదా విశ్వదాభిరామ వినురవేమ," అన్న వేమన సూక్తిని సదా అనుసరించిన వాడు చంద్రబాబు నాయుడు గారు. ఇదే రీతిలో మరొక శతక కర్త చెప్పిన గొప్ప విషయాన్ని పాటించి నేటికీ ముందుకు సాగుతూ జాతీయ రాజకీయాలలో ఏనాటికైనా చెరగని ముద్ర వేసేందుకు పటిష్టమైన అడుగులు వేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి అభినందనలు తెలుపక తప్పదు.

"ఒకచో నేలను పవళించు, నొకచోనొప్పారు బూసజ్జపై, నొకచో శాఖములారగించు, నొకచో ఉత్కృష్ట శాల్యోదనం, నొకచో బొంత ధరించు, ఒక్కొక్క తరిన్ యోగ్యాంబర శ్రేణి లెక్కకు రానీయడు కార్యసాధకుడు సుఖంబున్, దుఃఖంబున్ మదిన్" అన్న రీతిలో భారతదేశ రాజకీయాలలో అన్ని రాష్ట్రాలకు దీటైన నాయకుడిగా ఎనిమిది పదుల వయసు తనను తాకుతున్నప్పటికీ నేటి మేటి నగధీరుడు వలె పరిపాలన సాగిస్తున్న చంద్రబాబు గారికి అభినందనలు తప్ప ఇంకేమి చెప్పగలం.

- భూమిరెడ్డి సాయి శ్రీనివాస్‌రెడ్డి,
టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్,
పులివెందుల.

# ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం తీపి కబురు

## ◆ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక (చైతన్యరథం): 40 ఏళ్లగా ఇల్లు నిర్మించుకొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న గాజువాక ప్రజలకి గతంలో తెలుగుదేశం పార్టీ 301 జీవోని రిలీజ్ చేసి హౌస్ కమిటీ సమస్యకి చెక్క్ పెట్టిందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గాజువాక తహసీల్దార్ శ్రీవల్లి ఆధ్వర్యంలో జీవో నెంబర్ 45 పై ప్రజలకు అవగాహన కల్పించడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయాంక్ అశోక్, జిల్లా రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ శ్రీలేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకొని ఇప్పటివరకు పట్టాలు లేకుండా ఇబ్బంది పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని జీవో నంబర్ 45 ద్వారా 100 గజాల లోపున్న నిర్మాణాలకు ఉచితంగా పట్టాలు మంజూరు చేస్తామని అలాగే 100కు పైగా 1000 గజాలు మధ్యలో ఉన్నటువంటి నిర్మాణాలకు రెగ్యులైజేషన్ ఫీజులు చెల్లించి పట్టాలు పొందవచ్చు అని జిల్లా జాయింట్ కలెక్టర్ మయాంక్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోన తాతారావు కర్నంరెడ్డి నరసింగరావు, పల్లా చిరంజీవి శ్రీను, గోమాడ వాసు, ప్రసాద్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. అభివృద్ధికి బాటలు వేసేక్రమంలో రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరులో శాంతినగర్ నుండి సెయింట్ ఆన్స్ కాలేజ్ వరకూ 22, 23, 24 డివిజన్ల పరిధిలో 4కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాడైపోయిన రహదారుల పునర్నిర్మాణంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనికి అవసరమైన కోట్లాది రూపాయల నిధులను విడుదల చేయడంతో రహదారుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయగలిగామన్నారు. దీంతో ఎక్కడ చూసినా రహదారులు అద్దంలా మెరిసిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూడా నూతన రహదారుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధవహించాలని ఎమ్మెల్యే సూచించారు. నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టిసారించిన ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. తొలుత ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పెదబాబులకు ఆత్మీయ స్వాగతం లభించింది. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, నాయకులు వందనాల శ్రీనివాస్, ఆర్నేపల్లి తిరుపతి, గూడవల్లి వాసు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, కేతినేడి భాస్కరరావు, అట్లూరి రామకృష్ణ, అన్నపనేని రవికుమార్, కడియాల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు మరింత కఠిన చర్యలు చేపట్టాలి

## • విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్



విజయనగరం (చైతన్యరథం): వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టీ, ఐపీఎస్ ఏప్రిల్ 3న రామభద్రపురం పోలీసు స్టేషను సందర్శించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టికి స్వాగతం పలకగా, డీఐజీ పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, స్టేషను ప్రాంగణంను పరిశీలించి, నూతనంగా అభివృద్ధి పరిచిన వాహనాల షెడ్‌ను డీఐజీ గోపీనాథ్ జట్టి ప్రారంభించారు. పోలీసు స్టేషన్‌లోని రిసెప్షన్, గదులను పరిశీలించి, రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేశారు. మహిళా సంరక్షణ పోలీసులతో డీఐజీ మమేకమై శక్తి యాప్ గురించి క్షేత్ర స్థాయిలో ఆవాహన కల్పించాలని, ఆపద సమయాల్లో శక్తి ఉపయోగించి, పోలీసుల సహాయం ఏవిధంగా రక్షణ పొందాలో ప్రజలకు ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులకు వివరించాలన్నారు. గంజాయి నియంత్రణకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలను మరింత విస్తృతంగా వాహన చేపట్టాలన్నారు. బోర్డరింగ్ పోలీసు స్టేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి, నేరాల సమీక్షించి, నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని అధికారులను డీఐజీ ఆదేశించారు. గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై లోతైన విచారణ జరపాలని, గంజాయి వ్యాపారంతో ఏవైనా ఆస్తులు సంపాదిస్తే వారి ఆస్తులను అటాచ్ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతల సమస్యలు వచ్చే అంశాలను ప్రాథమిక స్థాయిలో గుర్తించి, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, దేవతా మూర్తులు, ప్రముఖుల విగ్రహాల భద్రతకు చర్యలు చేపట్టాలని, నిఘా పెట్టాలని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటి పరిరక్షణకు స్థానికులతో రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను డీఐజీ ఆదేశించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణను దృష్టిలో పెట్టుకొని వారికి రక్షణగా నిలిచే చట్టాల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీల్లో రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, మీ రామభద్రపురం ఎస్సై వి.ప్రసాదరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాక



విజయనగరం (చైతన్యరథం): రామభద్రపురం మండలంలోని బూసాయవలసలో ఒక వివాహ వేడుకలో పాల్గొనేందుకు గురువారం జిల్లాకు వచ్చిన రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను బహుకరిస్తున్న బొబ్బిలి శాసన సభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు, బుడా ఛైర్మన్ తేంటు లక్ష్మ నాయుడు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్-4లో కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో 53లక్షల రూపాయల నిధులతో ఇందిరా నిర్మాణం చేసిన రెండు అంతస్తుల సామాజిక భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు, ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ సురేష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేతులు మీదుగా సామాజిక భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జీవీఎంసీ పరిధిలో బీజేపీ తరుపున పోటీ చేసి గెలిచిన నాటి నుంచి నేటి వరకు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో వార్డులో సమస్యలను నాయకులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లే సమస్యలు పరిష్కరించడంలో గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి అభినందనీయమన్నారు. కొండవాలు ప్రాంతా ప్రజల సమస్యలను గంకల కవిత అప్పారావు యాదవ్ తన దృష్టికి తీసుకువచ్చారని త్వరలో 48 వ వార్డు కొండవాడ ప్రజల సమస్యలను పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల ఇందిరానగర్ -4లో సామాజిక భవనం కావాలని జీవీఎంసీ కౌన్సిల్లో ప్రస్తావించి సుమారు 53 లక్షల రూపాయలతో రెండు అంతస్తుల సామజిక భవనం నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ సామాజిక భవనం ఏర్పాటుతో ప్రజలకు పలు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రతిరోజు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంతో వార్డులో నిరంతరం పర్యటన చేయడం జరుగుతుందని, ఇప్పటికే వార్డులో పలు సమస్యలపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, జిల్లా కలెక్టర్‌కు,జీవీఎంసీ మేయర్, ఇతర అధికారులకు వినతిపత్రం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సామాజిక భవనం ప్రారంభంలో వార్డులో గల పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం జరిగిందని, త్వరలో వార్డులో సామాజిక భవనాలు, కమ్యూనిటీ హాలు, నూతన రోడ్లు,సీసీ కెమెరాలు, విద్యుత్ పోల్స్, నూతన వీధి దీపాలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా పాటుపడుతున్న కవిత అప్పారావుకి ప్రజలు అభినందనలు తెలిపారు.

# కనుల పండుగగా శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట... పాల్గొన్న వాసంశెట్టి



రామచంద్రపురం (చైతన్యరథం): శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ద్రాక్షరామ ఆదివారపుపేటలో అత్యంత ఘనంగా, కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి 35వ వార్షికోత్సవ వేడుకలు కూడా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యం విశేష పూజలు, హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుకున్నారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు. భక్తుల కోసం ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో స్వామివారి నగర సంకీర్తన, కోలాటం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారాముల వారి నూతన విగ్రహల ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరగడం పట్ల గ్రామ ప్రజలు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## బుడమేరు ఆధునికీకరణ గండ్లు పూడ్చివేతకు త్వరలో టెండర్లు : మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి /పాలకొల్లు (చైతన్యరథం): బుడమేరు ఆధునీకరణకు సంబంధించి జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం అమరావతి సచివాలయంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బుడమేరుకు మూడు చోట్ల పడిన గండ్లు మరమ్మత్తుల కోసం కేబినెట్ ఆమోదించిన రూ.39.05 కోట్లతో త్వరలోనే టెండర్లు పిలిచి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత టీడీపీ హాయాంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ 37,500 క్యూసెక్కులకు పెంచేలా రూ.464కోట్లతో టెండర్లు అప్పగించి 80 శాతం పనులు పూర్తి చేసిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో బుడమేరు డైవర్షన్ ఛానల్ విస్తరణకు నిధులు ఉన్నా, మిగిలిన 20శాతం పనులు చేయలేదని ఆయన విమర్శించారు. ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్‌ను 37,500 క్యూసెక్కుల వరద నీటిని తీసుకెళ్లాలా సామర్థ్యం పెంచి, పెండింగ్ పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయమని అధికారులకు సూచించారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి తగు సూచనలు ఇచ్చారు. బుడమేరు ఓల్డ్ ఛానెల్‌కు సమాంతరంగా మరొక కొత్త ఛానెల్‌ను కూడా 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలు, ప్రణాళికలపై చర్చించారు. బుడమేరు వరదల నియంత్రణకు డిజాస్టర్ మానేజ్మెంట్ కింద, కేంద్ర సాయంతో ముందుకు వెళ్ళేలా ప్రతిపాదనపై కూడా క్షుణ్ణంగా సమీక్షించారు. మున్సిపల్, రెవెన్యూ, డిజాస్టర్ మానేజ్మెంట్ శాఖల్ని సమన్వయం చేసి సదరు ప్రత్తిపాదన ముఖ్యమంత్రి ముందు ఉంచాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయిప్రసాద్, ఈఎన్సి వెంకటేశ్వరరావు, సీఈలు, ఎస్ఈలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దశాబ్దాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

●రూ.కోటి 25 లక్షల పేపరు మిల్లు సీఎస్ఆర్ నిధులతో పనులకు శ్రీకారం

●వైసీపీ నేతల్లా మాకు కమీషన్ల కక్కుర్తి లేదు, ప్రచారం పిచ్చి లేదు


●టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 41వ వార్డు పరిధిలోని కోటిలింగాల పేటలో దశాబ్దాల నాటి ముంపు సమస్యకు పేపరుమిల్లు సహకారంతో శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. పేపరుమిల్లు సీఎస్ఆర్ ఫండ్స్ రూ. కోటి 25 లక్షలతో నిర్మిస్తున్న పంపు హౌస్, పైపు లైన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 41వ డివిజన్ ఇంచార్జ్ నందివాడ దినేష్ పర్యవేక్షణలో నగర బీసీ సెల్ అధ్యక్షులు బుడ్డిగ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దశాబ్ద కాలానికి పైగా ఉన్న ముంపు సమస్య నుండి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో ఈ పనులు మే 30వ తేదీ నాటికి పూర్తి అవుతాయని చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా కోటిలింగాల పేట ప్రజలు వర్షాకాలంలో ముంపు బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో వర్షం ముంపు సమయంలో ఈ ప్రాంతంలో నీరు నిలిచిపోతే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు పత్తాలేకుండా పపోయేవారని ఆ సమయంలో తాను మోకాలిలోతు నీటిలో ఇంటింటికీ తిరిగి స్థానిక ప్రజలకు పాల ప్యాకెట్లు, తాగునీరు అందించానని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో ముంపు నివారణకు పేపరు మిల్లు సహకారంతో రూ.కోటి 25 లక్షల సీఎస్ఆర్ ఫండ్స్‌తో ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. వర్షం కురిసిన వెంటనే ఆ నీటిని పైపు లైన్ ద్వారా మళ్ళిస్తారని దాంతో ఇక్కడ ముంపు సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ ప్రజాప్రతినిధులు ప్రజలకు మేలు చేసే పనులు చేయకుండా వారి జేబులు నింపుకునేందుకు పేపరుమిల్లు నుంచి డబ్బు సంచులు పట్టుకుపోయారని ఆరోపించారు. గతంలో వైసీపీ పాలనలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఏ పనిచేసినా కమీషన్లు దండుకోవడం, ప్రచారం పిచ్చితో ఫ్లెక్సీలు వేసుకునేవారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలని తపన తప్ప తమకు అలాంటి యావ లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. మరో రూ.8 లక్షలతో 45వ వార్డు పరిధిలోని ఆనందనగర్ మున్సిపల్ స్కూలులో డిజిటల్ లైబ్రరీ కల్పిస్తున్నామని, మొత్తం రూ.కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

# ప్రతిష్ఠాత్మకంగా అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన

●లాలా చెరువు రోడ్డులో ప్రదర్శనలకు ఏర్పాట్లు... కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తేజస్వి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళలకి కాణాచి అయిన రాజమహేంద్రవరం నగరంలో లాలా చెరువు రహదారి మార్గంలో 'అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన'కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి (క్రియేటివిటీ అండ్ కల్చర్) కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలియచేశారు. గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేజస్వి పొడపాటి మాట్లాడుతూ 'అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన' కార్యక్రమం వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళలకి పూర్వ వైభవం తీసుకుని రావడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా కళలకు, సాంప్రదాయాలకు ఎటువంటి ఆదరణ లభించలేదని, అందుకు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలను చేపట్ట లేదని పేర్కొన్నారు. ఎంతో గొప్ప కళాకారులు, పద్మశ్రీ అవార్డులు వంటి విలువైన అవార్డు గ్రహీతలు ఉన్నా వారికి సముచిత గౌరవం లభించలేదు అన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నట్లు తెలిపారు. అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన పురస్కరించుకుని ప్రముఖ కళాకారుల చిత్ర ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో ప్రదర్శిస్తున్న వివిధ కళా ప్రదర్శనలను అధ్యయనం చేసినట్లు ఆమె తెలిపారు. గత రెండు దశాబ్దాల కర్ణాటక రాష్ట్రంలో చిత్ర కళా ప్రదర్శనలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రావడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కూడా వివిధ సాంస్కృతిక కళా రీతులలో కూడిన వివిధ ప్రదర్శనల మేలి కలియకతో సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. 4వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పర్యటన మంత్రి కందులు దుర్గేష్ చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున చేపట్టినట్లు వివరించారు. ఈ 'అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన' ద్వారా వొచ్చే నిధులతో రాజమండ్రిలోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఏడాది ఈ వీధి ప్రదర్శన కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఏపీలో 5,840 మెగావాట్ల సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు

● ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



ఏలూరు (చైతన్యరథం): విద్యుత్ ఉత్పత్తి అనధికారిత కార్యకలాపం కాబట్టి విద్యుత్ కేంద్రాల ప్రమోటర్లు తగిన సాంకేతికతలను స్వతంత్రంగా ఎంపిక చేసుకోవచ్చని అయితే మినిస్ట్రీ ఆఫ్ పవర్ పాత సబ్-క్రిటికల్ యూనిట్లకు బదులుగా అధిక సామర్థ్యం గల సూపర్ క్రిటికల్, ఆల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 2025 మార్చి 28 నాటికి భారతదేశంలో 98 సూపర్ క్రిటికల్ యూనిట్లు (68,070 మెగావాట్లు) మరియు 8 ఆల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్లు (5,560 మెగావాట్లు) ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగా సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు ఉన్నాయని కేంద్రమంత్రి బదులిచ్చారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో థర్మల్ పవర్ ప్లాంట్ల ఇంధన సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచడానికి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోకసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర విద్యుత్ అథారిటీ నివేదిక ప్రకారం 2022-23లో దేశవ్యాప్తంగా బొగ్గు మరియు లిగ్నైట్ ఆధారిత విద్యుత్ కేంద్రాల థర్మల్ సామర్థ్యం 35.02 శాతంగా నమోదైందని, 2018-19లో 35.62 శాతం, 2019-20లో 35.69 శాతం, 2020-2021లో 35.88 శాతం, 2021-22లో 35.11 శాతంగా ఉందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు పీఏటీ పథకం అమలు చేయబడిందని, ఈ పథకం మూడు సంవత్సరాల వ్యవధిలో ఉత్పత్తి నిష్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించబడిందని, దేశవ్యాప్తంగా 184 గిగావాట్లు సామర్థ్యాన్ని కవర్ చేస్తుందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 11.2 గిగావాట్లు ఉన్నాయని, ఈ కార్యక్రమం ద్వారా 7.73 మిలియన్ టన్నుల ఆయిల్ సమానమైన ఇంధన పొదుపు సాధించబడిందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 0.146 మిలియన్ టన్నులు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు.

## నియోజకవర్గంలో రోడ్ల పట్టిష్టతకు ప్రభుత్వం చర్యలు : ఎమ్మెల్యే బత్తుల



కోరుకొండ (చైతన్యరథం): రఘుదేవపురం, మల్లంపూడి ఆర్ అండ్ బి రోడ్డు పనులు ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. గురువారం ఆర్అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీతానగరం రోడ్డు సత్వరం ప్రారంభించాలని, రాజానగరం నియోజవర్గంలో 326 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయని అందులో 30 రోడ్లు ఎండిఆర్ కింద, 6రోడ్లు స్టేట్ హైవేస్ కింద ఉన్నాయని ఈ రోడ్ల పట్టిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రాపాక రోడ్డు మెట్ట గంగాలమ్మ గుడి వరకు పాడయ్యిందని, దాదాపు 3 కిలోమీటర్లు రోడ్డు రిపేర్లు అవసరమని, వెంటనే రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. కోటికేశవరం-నాగంపల్లి మూడు కిలోమీటర్ల రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని పనులు ప్రారంభించాలి. రాజానగరం-గాదరాడ రోడ్డు పదికిలోమీటర్లు రోడ్డు, నాగంపల్లి-చిన్న కొండేపూడి రోడ్డు ఎనిమిదిన్నర కిలోమీటర్లు వెంటనే నిర్మించాలన్నారు. రాజానగరం-పిడపర్తి రోడ్డు మూడున్నర కిలోమీటర్లు, నామవరం-ఎర్రంపాలెం 7.50 కిలోమీటర్లు, కొండగుంటూరు-సంపత్ నగరం రోడ్డు ప్రారంభించాలన్నారు. శ్రీకృష్ణపట్నం - కానవరం-రాధేయపాలెం -4 కిమీ,రోడ్డు అభివృద్ధి చేయాలన్నారు. నరేంద్రపురం, కొత్త వెలుగుబంద, చక్రద్వారబంధం రోడ్డు పది కిలోమీటర్లు ప్యాచ్ వర్క్ పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. సీతానగరం క్రీడా వికాసకేంద్రం పనులు త్వరితగతన పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులో తీసుకురావాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బిఎస్ఈ ఈఈ, డిఈ, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవాతత్పరుడు పీరయ్యకి నేతల నీరాజనం

- టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా సంస్మరణ సభ...



మంగళగిరి (చైతన్యరథం): పుడమిపై పురుడుపోసుకున్న ఎందరో సామాన్యులు అసమాన్యులై కీర్తిగడించి తెలుగుతల్లి పాదాలకు ప్రణమిల్లారు... తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తెలుగు జాతి ఉన్నంతకాలం గుర్తుండిపోయేలా సేవలందించి చరితార్థులయ్యారు. అటువంటి మహనీయుల్లో కారణజన్ముడు.. తన పరిపాలనాదక్షతతో దేశరాజకీయ ముఖచిత్రాన్ని మార్చి యావత్ ప్రపంచం ఓసారి ఆంధ్రప్రదేశ్ వైపు తలతిప్పి చూసేలా రాజకీయధుంధరుడిగా దశాబ్దాల కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకలించి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారపీఠాన్ని అధిరోహించి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దివంగత సీఎం, తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్). అటువంటి మహానేతను స్ఫూర్తిగా తీసుకుని తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తగా రాజకీయ రంగ ప్రవేశం చేసి అధికారంలో ఉన్నా... విపక్షంలో ఉన్నా పార్టీకి సుశిక్షితుడు.. కరడుగట్టిన కార్యకర్తగా, ఏనాడు పదవులకు ఆశించకుండా పార్టీ పటిష్టతకు.. పార్టీ శ్రేణులకోసం తన తుదిశ్వాస విడిచే వరకు అలుపెరుగని పోరాటం సాగించిన అతి సామాన్యుడు.. కడప జిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధి మండలి మాజీ సభ్యులు పోతగంటి పీరయ్యకు అరుదైన గౌరవం లభించింది. ఇటీవల మృతి చెందిన వీరయ్యకు గురువారం ఉపాధి హామీ, నీరు-చెట్టు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభ నిర్వహించారు. సభలో పలువురు అమాత్యులు.. ప్రజాప్రతినిధులు.. ప్రముఖులు పాల్గొని పీరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన పార్టీకి అందించిన సేవలను శ్లాఘించారు. నిస్వార్థ సేవాతత్పరుడికి నేతలు నీరాజనం పలికారు. అకుంఠిత దీక్షాపరుడు.. స్ఫూర్తిమంతుడికి అశ్రునివాళి అర్పించారు. సుశిక్షితుడు... కరడుగట్టిన కార్యకర్త 'పోతగంటి' సేవలను కీర్తించారు.

**పార్టీ ఉన్నంతకాలం ఆయన సేవలు నిలిచే ఉంటాయి : వీరంకి గురుమూర్తి**

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి, పార్టీని నమ్ముకున్న వారికి తన పరిధిలో పీరయ్య అందించిన సేవలు అజరామరమని, పార్టీ ఉన్నంతకాలం ఆయన సేవలు నిలిచి ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ బిల్లులు పెండింగ్లో ఉన్న సమయంలో బీద రవిచంద్ర నాయకత్వంలో ఉపాధి హామీ సాధించేందుకు కడప నుంచి మంగళగిరికి వచ్చి నిరంతరం కృషి చేశారని, అదేవిధంగా కడప జిల్లా బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగారని, ఉపాధి హామీ సభ్యులుగా ఉన్న పీరయ్యతో ఎన్నో గుర్తులు మాకు ఉన్నాయని, అనాడు చంద్రబాబు ఆదేశానుసారం లోకేష్ మార్గదర్శకంలో పని చేసి ఉపాధి హామీ పనులు చేసిన వారికి రూ.4 కోట్లు ఇప్పించే టీంలో పీరయ్య ఉన్నారని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రశ్నించిన వ్యక్తి పీరయ్య అని, పార్టీ కోసం చివరి మజిలీ వరకు పనిచేశారని కరడగట్టిన కార్యకర్త పీరయ్య అని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటన విజయవంతానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి (చైతన్యరథం): నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి, కనిగిరిని కనకపట్టణంగా రూపొందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ కనిగిరి నియోజకవర్గంలో చేపట్టిన పర్యటన విజయవంతమైన సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, లోకేష్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు కానున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి నారా లోకేష్ హాజరైనందుకు మాత్రమే కాకుండా, కనిగిరిని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తానని ప్రకటించినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్లాంట్ మాత్రమే కాకుండా మరో 50 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని రిలయన్స్ సంస్థ ప్రకటించడం కనిగిరికి లభించిన మరో గొప్ప అవకాశమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా రిలయన్స్ సంస్థకు కూడా ధన్యవాదాలు తెలిపారు.

# బర్డ్ ఫ్లూ వైరస్‌తో మృతి చెందిన కుటుంబానికి ఆదుకుంటాం

నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేట పట్టణంలో రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్‌తో మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే చదలవాడ భరోసా కల్పించారు. స్థానికంగా ఇప్పటికే మెడికల్ క్యాంపులు,శానిటేషన్ నిర్వహించడం జరిగింది. రాబోయే రోజుల్లో నరసరావుపేట పట్టణంలో ప్రజలకు ఏ అనారోగ్యం రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నెట్టెం



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఈనెల 5వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై స్థానిక అధికారులు, నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి మాజిమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం పరిశీలించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... ఈనెల 5న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముప్పాళ్ళ గ్రామానికి రానున్నారని. బాబుజగజ్జీవన్‌రాం జయంతి వేడుకలు, పీ4 కార్యక్రమానికి హాజరవుతారని ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు స్థలాన్ని, సీఎం హెలిపాడ్ స్థలాన్ని, సభ ఏర్పాట్లపై పరిశీలించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నందిగామ నియోజకవర్గం మొదటిసారిగా చంద్రబాబునాయుడు వస్తున్న తరుణంలో ఈ సభను విజయవంతం చేయాలని సభకు సంబంధించి అన్ని విషయాలు జిల్లా కలెక్టర్ లక్ష్మీసా, విజయవాడ కమిషనర్ రాజశేఖర్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, జిల్లా అధికారులు, కూటమి నాయకులతో కలిసి చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్టీసీని మరింత చేరువ చేస్తున్న కూటమి ప్రభుత్వం : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వచ్చింది మొదలు రాష్ట్రంలో ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేస్తూ వస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. చేరువ చేయడమే కాదు విద్యుత్ వాహనాల వైపు సంస్థను నడిపించడం ద్వారా భవిష్యత్‌లో ప్రజలపై ఛార్జీల భారం, కాలుష్యం సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో 2కొత్త బస్సులను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వినుకొండ-విజయవాడ ఎక్స్ ప్రెస్ సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాల దృక్పథంతో గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇదే వినుకొండ డిపోలో 20కి పైగా డీలక్స్, లగ్జరీ, సూపర్ లగ్జరీ, ఇంద్రా బస్సులు ప్రవేశపెట్టాని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 1489 కొత్త బస్సులు ప్రారంభమైనట్లు తెలిపారు. త్వరలో మరో 1400 బస్సులు రానున్నాయన్నారు. ఈ సందర్భంగానే ఆర్టీసీపై జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు. వాళ్లు 4సార్లు పెంచి ప్రజలపై భారం మోపినా, సామాన్యులకు ఎలాంటి సౌకర్యం కల్పించలేదని, కార్మికుల్ని ఆదుకోలేదు, డిపోలను మెరుగుపరచలేదన్నారు. పైగా ఆస్తులను అమ్మేందుకు సిద్ధమయ్యారని, ప్రజలు ఓడించకపోయి ఉంటే మొత్తం తాకట్టుల్లో పెట్టేసేవారన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో పల్లె వెలుగు బస్సులు పెంచడం, విద్యార్థులకు సమయానుగుణ సర్వీసులు అందించడం, డీజిల్ ఖర్చు తగ్గించేందుకు విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం వంటి చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. వినుకొండలో కొత్త డిపో నిర్మాణానికి రూ.17 కోట్లు అవసరమని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఆర్టీసీ ఎండీ సమక్షంలో అందుకు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం సిద్ధమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మధు, నాగేశ్వరరావు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఉత్సాహాన్ని నింపేవి ఎడ్ల బలప్రదర్శన పోటీలే

- ఆలపాటి నిర్వహిస్తున్న ఎడ్లపోటీలు, పశుపాల ప్రదర్శన చూశాక తిరిగిపోటీలు నిర్వహించాలని నాకు అనిపిస్తోంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రైతాంగానికి ఎంతో ఇష్టమైన ఎడ్ల బలప్రదర్శన అని, వారు ఎంతో సంతోషంగా కన్నులపండువగా ఎడ్లను చూసి ఆనందిస్తారని, అంతరించిపోతున్న ఒంగోలు జాతి ఎడ్లను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తెనాలిలో జరుగుతున్న ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన, పశుపాల ప్రదర్శన పోటీలకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై, నిర్వాహకుల్ని ఎడ్ల యజమానుల్ని అభినందించారు. ఆలపాటి శివరామయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఆయన పోటీలకు విచ్చేసిన రైతాంగాన్ని, కూటమిపార్టీల నాయకులు, కార్యకర్తల్ని ఉద్దేశించి ప్రసంగించారు. 2014కి ముందు ఎడ్లబలప్రదర్శను కొందరు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి, ఎడ్ల పోటీలను తిరిగి నిర్వహించుకునేలా చేయడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు ఎడ్లబలప్రదర్శనపై ప్రత్యేక దృష్టిపెట్టి రైతుల్ని ప్రోత్సహించడం జరిగిందన్నారు. వ్యవసాయపనుల్లో తీరిక లేకుండా గడిపే రైతాంగానికి ఎడ్ల బలప్రదర్శన మంచి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రైతుగా, అరక దున్నిన వ్యక్తిగా రైతుల కష్టనష్టాలు తనకు బాగా తెలుసునన్న ప్రత్తిపాటి, జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల పోటీల నిర్వహణ ఆలోచ చేసిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అభినందిస్తున్నానన్నారు. ఆలపాటిని చూశాక ఎడ్ల బలప్రదర్శన పోటీలు తిరిగి ప్రారంభించాలనే ఆలోచన, ఆసక్తి తనలో వచ్చాయని పుల్లారావు చెప్పారు. ఒంగోలు జాతి ఎడ్ల మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుప్రజలందరిపై ఉందన్నారు. ఒంగోలు ఎడ్లను పోషించాలనుకునేవారికి ఇలాంటి పోటీలు ఉత్సాహన్నిస్తాయన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ విధమైన పోటీలు నిర్వహిస్తే, ఎడ్లను పోషించేవారికి ఉపయోగకరంగా ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు.

## ఇఫ్కో సెజ్ అభివృద్ధిపై మరోసారి ఎంపీ వేమిరెడ్డి భేటీ

- సంస్థ సీఈవో ఉదయ్ శంకర్ అవస్థిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి
- కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనపై చర్చ



నెల్లూరు (చైతన్యరథం): జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిపై మరోసారి ఇఫ్కో సీఈవో ఉదయ్ శంకర్ అవస్థితో భేటీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలోని ఆయన కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డిని.. ఉదయ్ శంకర్ అవస్థి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. కొడవలూరు మండల పరిధిలో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు స్థాపించాలని ఇటీవల ఎంపీ వేమిరెడ్డి.. ఇఫ్కో సీఈవో, ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన విషయం విధితమే. అనంతరం మరోమారు సంస్థ సీఈవో ఉదయ్‌శంకర్ అవస్థితో గురువారం ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. 2770 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, పరిశ్రమలు వస్తే జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని ఆయన వివరించారు.

ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఉదయ్ శంకర్ అవస్థి.. తమ పరిధిలో పరిశ్రమలు వచ్చేలా కృషి చేస్తామని ఎంపీ వేమిరెడ్డికి హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటుకు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉదయ్ శంకర్ అవస్థి.. ఎంపీ వేమిరెడ్డికి కీలక సూచన చేశారు. ఎంపీగా మీ పరిధిలో పారిశ్రామికవేత్తలను కిసాన్ సెజ్‌లో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని కోరారు. పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి, సెజ్‌లో కంపెనీలు ఏర్పాటు చేసేలా ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ చొరవతో ఎవరైనా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ముందుకు వస్తే.. తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని వెల్లడించారు.

## ఐదేళ్ల తర్వాత మళ్లీ ట్రాక్‌లోకి సంక్షేమ పథకాలు

- వైసీపీ పాలనలో మూలనపెట్టేసిన కార్యక్రమాలకు బూజు దులుపుతున్న కూటమి ప్రభుత్వం : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



వెంకటాచలం (చైతన్యరథం): ఐదేళ్ల అనంతరం సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని, వైసీపీ పాలనలో మూలనపెట్టేసిన కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం బూజు దులుపుతుందని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన మత్స్యకారులకు సైకిళ్లు, వలలను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 42 మంది గిరిజనులకు, చేపల వలలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక్కో యూనిట్ విలువ రూ.10వేలు కాగా, లబ్ధిదారుడి వాటా రూ.1,000 మాత్రమేనని, 2019-20 ఆర్థిక సంవత్సరంలో గిరిజన బిడ్డలకు మంజూరైన ఈ యూనిట్ల పంపిణీని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లూ పక్కనపెట్టేసిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి సంక్షేమ ఫలాల పంపిణీ పున:ప్రారంభమైంది. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం జిల్లాలో 38 భవిత కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల్లో 734 మంది చిన్నారులు ఉండగా, వారికి 72 మంది సేవ చేస్తున్నారు. భవిత కేంద్రాల్లో చిన్నారులకు సేవలు అందించడంలో ఆయాలు చేస్తున్న కృషి అభినందనీయమైనది. ఆ చిన్నారుల్లో అవసరమైన వారికి ఈరోజు వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు పంపిణీ చేశాం. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు కూడా తిరిగి ప్రారంభమయ్యాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో గిరిజనుల సంక్షేమాన్ని కూడా అప్పటి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసేసింది. బటన్ నొక్కుడు తప్ప మిగిలిన కార్యక్రమాలన్నింటిని జగన్‌రెడ్డి గాలికొదిలేశారు. బీసీ రెసిడెన్షియల్ స్కూలు కోసం స్థలాన్ని మంజూరు చేయడంతో పాటు భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని సోమిరెడ్డి పేర్కొన్నారు.



## ఆన్‌లైన్‌లోకి పల్లె పాలన... పంచాయతీలకు కంప్యూటర్లు




ఒంగోలు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా పరిపాలనలో భాగంగా గ్రామస్థాయిలో ఆన్లైన్ కార్యకలాపాలు విధిగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో వసూళ్ల విధానం చేపట్టింది. క్యూఆర్ స్కానర్ల రూపంలో సిబ్బంది పన్నులు వసూలు చేస్తున్నారు. అయితే చాలా పంచాయతీల్లో కంప్యూటర్ల కొరతతో ఈ విధానం మందకొడిగా సాగుతోంది. దీంతో ప్రభుత్వం నూతనంగా కంప్యూటర్లు అందజేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా మేజర్ పంచాయతీలు, సచివాలయాల్లో కొరతను గుర్తించింది. మొదటి విడతగా జిల్లాకు 18 వరకు కంప్యూటర్లు అందగా.. త్వరలో మరో 60 వరకు సమకూరనున్నాయి. చాలా పంచాయతీల్లో ఇప్పటికీ వివిధ కార్యకలాపాలకు సంబంధించి కాగితాల్లోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థలకు కీలక ఆదాయ వనరులైన ఆస్తి పన్ను నుంచి లీజుల వసూలు వరకు దాదాపు ఇదే పరిస్థితి. పంచాయతీలకు వివిధ పద్దుల కింద వచ్చే ఆదాయం విషయంలో సరైన లెక్కలు ఉండేవి కావు. కొందరు కార్యదర్శులు వసూలు చేసిన పన్నులు, లీజుల ఆదాయాన్ని ప్రభుత్వానికి జమ చేయకుండా జేబులో వేసుకునేవారు. ఆన్లైన్ కార్యకలాపాలతో వీటికి అడ్డుకట్ట పడనుంది.జిల్లాలో పంచాయతీలు: 729, పన్ను అసెస్మెంట్లు: 1,25,085, మొత్తం పన్ను వసూళ్ల లక్ష్యం: రూ.65.63 కోట్లు, ఆచరణలో పన్ను వసూలు: రూ.52.78 కోట్లు, 2025 మార్చి చివరి నాటికి ఉన్నాయి.

## జిల్లాలో 3.96 లక్షల మందికి దీపం-2 లబ్ధి



ఒంగోలు (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ అమలులో భాగంగా మహాశక్తి పథకం కింద ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున 2028 మార్చి నెలాఖరులోపు ఉచితంగా మూడింటిని అందించనుంది. అందులో భాగంగా గతేడాది దీపావళి పండగ రోజున మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టింది. మార్చి నెలాఖరుతో తొలి విడత సిలిండరు గడుపు పూర్తయింది. దీపం 2 రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రక్రియ ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా దీపం-2 పథకానికి 4,80,711 కుటుంబాలను అర్హులుగా గుర్తించారు. అందులో 3,96,607 మంది మొదటి ఉచిత సిలిండర్ను ఇప్పటికే తీసుకున్నారు. తద్వారా రూ.31.75 కోట్ల మేర నగదు లబ్ధి చేకూరింది. ప్రస్తుతం వినియోగదారుడు గ్యాస్ సిలిండర్. తీసుకోగానే 48 గంటల్లో నేరుగా బ్యాంక్ ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నారు. ఈ ప్రక్రియలో ఏదైనా సమస్యలున్నాయని లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే పౌరసరఫరాల శాఖ, గ్యాస్ ఏజెన్సీలు పరిశీలించి పరిష్కరిస్తున్నాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరి.

## సీసీ రోడ్లు, డ్రైన్‌లకు శంకుస్థాపన చేసిన కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడేది లేదని, అధికారుల నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం రూ.29 లక్షలతో 41వ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైన్‌లకు శంకుస్థాపన చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41 డివిజన్‌లో రూ.29 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రారంభించిన ప్రతి పనిని చెప్పిన మాట ప్రకారం సకాలంలో పూర్తి చేస్తున్నామని, అందుకు సహకరిస్తున్న అధికారులకు, కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి, అభివృద్ధి జరుగుతున్నప్పుడు ప్రజలు అందుకు సహకరించాలన్నారు. డివిజన్ పరిధిలో కొన్ని సమస్యలు స్థానికులు నా దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు పాలూరు నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు కువ్వాకొల్లు బాబ్జి, మజ్జారి రామకృష్ణ, సతీష్, బాలాజీ రెడ్డి, తంజావూరు వేణు, డ్యానీ, శరత్, వెంకటేశ్వర్లు, ఉచ్చూరు సురేష్, వెంకటేశ్వర్లు ఆచారి, సుధాకర్, సుత్తారం సురేష్, ఆదోని వెంకటేశ్వర్లు, బాణాల వెంకటేశ్వర్లు, శివ, కమలాకర్ మస్తానయ్య, గౌసియా, మందా పెద్దబాబు, మందా బాబ్జి, పల్లాల రమణయ్య, పల్లాల మాతయ్య, నాగరాజు, శ్రీనివాసులు, గఫ్ఫార్, స్వప్న, సుజాత, భార్గవి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



చంద్రగిరి (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024-2025కు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యాఖ్యానించారు. గురువారం చిన్నగొట్టుగల్లు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ సబ్ మిషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్నగొట్టుగల్లు మండలంలో సుమారు రూ.8లక్షల 48 వేలతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మేలు చేకూరుతుందని... ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గానికి సుమారు రూ.50 లక్షల వ్యవసాయ పనిముట్లు కోసం మంజూరు చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే పులివర్తినానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ పనిముట్లు పంపిణీ చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకొని చిన్నగొట్టుగల్లు మండలంలోని 45 మంది రైతులకు సబ్సిడీ రూపంలో 52 వ్యవసాయ పనిముట్లు, పంపిణీ చేశామని తెలిపారు.

## బఫర్‌తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలి

- రెండు జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- డీఎస్‌ఓలు, డిఎంలు ఇతర అధికారులతో ఎమ్మెల్యే సమావేశం



రాప్తాడు (చైతన్యరథం): బఫర్‌తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు సంబంధించిన పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓలు, డిఎంలు, 6మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సిఎస్‌డిటిలు పలువురు రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో బఫర్ పెండింగ్లో ఉంచడం వల్ల ఆ ప్రభావం ప్రస్తుతం ఉన్న రేషన్ డీలర్ల పై పడుతోందని.. ఇటీవల డీలర్లు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి నెలా బఫర్‌స్టాకుతో రేషన్ బియ్యం తక్కువ క్వింటాళ్లు సరఫరా చేస్తున్నారని, ఇలాగైతే ప్రజలకు ఎలా పంపిణీ చేసేదని వాపోయారు. ప్రతినెలా రేషన్ బియ్యంలో స్టాకు తక్కువగా వస్తున్నాయని, ప్రతి బస్తా మీద నాలుగు నుంచి ఐదు కేజీలకు పైగా తక్కువగా వస్తున్నాయని ఎమ్మెల్యే సునీతకు వివరించారు ఇదే అంశాలను అధికారులతో ఆమె చర్చించారు. బఫర్‌తో సంబంధం లేకుండా రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయాలన్నారు మీరు బియ్యం తక్కువ ఇస్తే డీలర్లు కూడా లబ్ధిదారులకు అందించలేరని అంతిమంగా అది ప్రజలపై ప్రభావం పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. స్టాక్ పాయింట్లలో తూకాలు కచ్చితంగా ఉండాలని ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎండియు వాహనదారులకు ప్రతినెల డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ ఇంటింటికి రేషన్ సరఫరా చేయకపోవడం వంటి అంశాల గురించి కూడా చర్చించారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉండటంతో తాము ఉన్నతాధికారులకు పౌరసరఫరాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు వస్తాయని, అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఇప్పటి వరకు ఈ.కే.వై.సి చేయించుకోని రేషన్ కార్డుదారులు ఖచ్చితంగా ఈకేవైసి చేయించుకోవాలని, అదే సమయంలో రేషన్ డీలర్ల సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి : ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల (చైతన్యరథం): కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలోమీటర్ల దూరం 340సీ జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసి పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యంలో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు కూడా వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి కోరారు. గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్సిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340సీ కర్నూలు-దోర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం



ఆలూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 2018లో గ్రీన్ పార్కుకు 1.50 ఎకరాలు కేటాయించగా, రూ. 2 లక్షలతో ముళ్ళ కంప కూడా తొలగించారని వైసీపీ ప్రభుత్వం దాన్ని పక్కన పెట్టిందని పార్కు ఏర్పాటు చేయాలని ప్రజలు వినతిపత్రం అందించారు. అలాగే కురువల్లి- అరికెర గ్రామానికి రహదారి నిర్మించాలని గ్రామాల ప్రజలు విన్నవించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారమయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కన్వీనర్లు అశోక్, సుధాకర్, డా తిప్పయ్య, ఏబీసీ కెనాల్ డీసీ చైర్మన్ నగర దోన కిష్టప్ప, రఘు ప్రసాద్ రెడ్డి, గిరి మల్లేష్ గౌడ్, అట్టేకల్ బాబు, నరసప్ప, తిమ్మయ్య, కొమ్ము రామాంజినేయులు, సాలీ సాహెబ్, కృష్ణం నాయుడు, కొమ్ము రాజు, మసాలా జగన్ పాల్గొన్నారు.

## అమెరికా రాజధానిలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలుగు వారి ఆరాధ్య నటుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, 43 ఏళ్లుగా జయాపజయాల కతీతంగా.. రాష్ట్ర ప్రగతికి కట్టుబడి పాలన సాగిస్తూ.. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ వర్గాలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో పాటు.. ఆనాడు సాఫ్ట్‌వేర్ రంగంలో చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో.. ఈనాడు తెలుగు వారు ప్రపంచం నలుమూలలా అదే రంగంలో విశేషంగా రాణిస్తూ సత్తా చాటుతున్నారు.. ఈ సందర్భంగా ప్రవాసులు పార్టీ ప్రస్థానాన్ని, సమర్థ నాయకుని నాయకత్వ దక్షతను గుర్తుచేసుకుంటూ, ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించి 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. 75 సంవత్సరాల వయస్సులో కూడా చంద్రబాబు తపన, 2047కై ఆయన ప్రణాళికలు సఫలీకృతమవ్వాలని, ఉగాది రోజు ఆయన ప్రతిపాదించిన పీ-4 పథకానికి తమవంతు భాధ్యతగా చేయూతనందిస్తామని ప్రవాసులు తెలిపారు. భాను మాగులూరి, రాజేష్ కాసరనేని సమన్వయ పరచిన ఈ కార్యక్రమంలో రావు లింగా, జానకిరామ్, నాగ్ నెల్లూరి, సుధీర్ కొమ్మి,యాష్ బొద్దులూరి, సాయి బొల్లినేని, సతీష్ చింత, సురేఖ చనుమోలు, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ లూయిస్‌లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

సెయింట్‌లూయిస్ నగరంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు కూన రవి కుమార్ (ఆమదాలవలస), కందుల నారాయణరెడ్డి(మార్కాపురం)లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్ర, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, ప్రస్తుత ప్రభుత్వ పాలన, భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల్లో ఎన్నారై టీడీపీ పోషించిన కీలక పాత్ర, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గ్లోబల్ తెలుగువారి పాత్ర వంటి అంశాలపై కార్యకర్తలు ప్రసంగించారు. కిషోర్ యార్లగడ్డ, చెంచు వేణుగోపాల్ రెడ్డి అధికార ప్రతినిధి), రాజ సూరపనేని, రజినీకాంత్ గంగవరపు, కిషోర్ యర్రపోతిన, సురేంద్ర బైరపనేని, శేషు, వెంకట్ గొని, రవిపొట్ల, రామ్ కుమార్ లావు, విజయ్ బుద్ధి, సురేన్ పాతూరి, శ్రీకాంత్ సూరపనేని స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెహ్రెయిన్‌లో వైభవంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బహ్రెయిన్‌లో వైభవంగా జరిగాయి. టీడీపీ నాయకులు, నందమూరి అభిమానులు వేడుకల్లో పాల్గొని పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. 43 ఏళ్ళ పార్టీ ప్రస్థానంలో పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన నాయకులు, కార్యకర్తల గొప్పదనాన్ని స్మరించుకున్నారు. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కీర్తిశేషులు అన్న నందమూరి తారక రామారావు అని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రశంసలు కురిపించారు. ఐటీతో పాటు వివిధ రంగాలలో తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు దక్కిందని అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి, తెలుగు వారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఇచ్చిన పార్టీ టీడీపీ అని కొనియాడారు.



## ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించిన గౌరు



నందికొట్కూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, నందికొట్కూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్లూరు అర్బన 16 వార్డుల పరిధిలోని ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గౌరు దంపతులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 195 అర్జీలు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెరుగు పురు షోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

**టీడీపీలోనే కార్యకర్తలకు భరోసా:** తెలుగుదేశం పార్టీలోనే నాయ కులు, కార్యకర్తలకు భరోసా ఉందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. కల్లూరు, ఓర్వకల్లు మండల బూత, క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో గౌరు దంపతులు సమావేశం నిర్వ హించారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పాణ్యం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికి ఇంకా సభ్యత్వ నమోదుకు అవకాశం ఉన్నచోట కార్యకర్తలు చురుకుగా పాల్గొని సభ్యత్వ నమోదు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్డులను క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లకు అందజేశారు.

# ఆస్తుల వెల్లడికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అంగీకారం

## - ఫుల్‌కోర్టు సమావేశంలో నిర్ణయం



న్యూఢిల్లీ: న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించిన సర్వోన్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు జడ్జీలు తమ ఆస్తులను బహిర్గతం చేసేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన ఫుల్ కోర్టు సమావేశంలో ఈ ప్రతిపాదనకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వివాదం నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఏప్రిల్ 1వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా సమావేశమయ్యారు. అందులో తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు న్యాయమూర్తులందరూ సుముఖత వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 30 మంది జడ్జీలు తమ ఆస్తులకు సంబంధించి డిక్లరేషన్లను సమర్పించారు. వీటిని త్వరలోనే సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నారు. అయితే ఇదంతా స్వచ్ఛందంగా జరుగుతున్న ప్రక్రియేనని సుప్రీంకోర్టు వెబ్‌సైట్ వెల్లడించింది.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. సుప్రీంకోర్టు జడ్జీలు ప్రమాణస్వీకారం చేయగానే తమ ఆస్తుల వివరాలను ప్రధాన న్యాయమూర్తికి సమర్పించాల్సి ఉంటుంది. అయితే, వాటిని బహిర్గతం చేయాలన్న తప్పనిసరి నిబంధనేదీ లేదు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో న్యాయమూర్తుల ఆస్తుల డిక్లరేషన్ల కోసం ఇప్పటికే ఓ సెక్షన్ ఉంది. కానీ, గత కొన్నేళ్లుగా అందులో ఎలాంటి అప్‌డేట్లు లేవు. తాజా నిర్ణయంతో త్వరలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు బహిర్గతం కానున్నాయి.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చాయి. ఇది వివాదాస్పదం కావడంతో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు, ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు కమిటీ ఏర్పాటుచేసింది.

# అమెరికా సుంకాల పర్యవసానాలను పరిశీలిస్తున్నాం

## - కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానం కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతున్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతోపాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్‌లైన్ సుంకం అమల్లోకి వస్తుందని తెలిపింది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిణ కొరియాకు 25 శాతం సుంకం విధించారు.

# ఇక అమెతో కలిసి ఉండలేను

## విడాకులకు సిద్ధమైన రన్యారావు భర్త



బెంగళూరు: దుబాయ్ నుంచి అక్రమంగా బంగారాన్ని తరలిస్తూ బెంగళూరు విమానాశ్రయంలో దొరికిపోయి, జైలుపాలయిన కన్నడ నటి రన్యారావు నుంచి తనకు విడాకులు ఇప్పించాలని కోరుతూ న్యాయస్థానంలో అర్జీ వేసేందుకు ఆమె భర్త జతిన్ హుక్కురి సిద్ధమయ్యారు. ఒక వివాహ బ్రోకరు ద్వారా 2024 అక్టోబరు 6న ఒక రెస్టారెంటులో వీరిద్దరూ కలిసి మాట్లాడుకున్నారు. అదే నెల 23న వీరి వివాహ నిశ్చితార్థం జరిగింది. రేసు కోర్సు రోడ్డులోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో 2024 నవంబరు 27న వివాహం జరిగింది. ల్యావెల్లీ రోడ్డులోని ఒక ఖరీదైన ఫ్లాట్లో సంసారాన్ని మొదలుపెట్టారు. నెలరోజులకే ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తాయి. తాను వద్దన్నా పని ఉందని, వ్యాపారం చూసుకోవాలని ప్రతిసారీ ఆమె దుబాయ్‌కి వెళ్లి వచ్చేది. వద్దన్నా వినకుండా ఆమె విదేశీ ప్రయాణాలు చేయడంతో ఆమె నుంచి జతిన్ దూరంగా ఉంటూ వచ్చారు. ఈ ఏడాది మార్చి 2వ తేదీ అర్ధరాత్రి రన్యారావును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు అరెస్టు చేసిన అనంతరం ఆమె, తరుణ్ రాజ్ అక్రమ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో జతిన్‌ను కూడా డీఆర్ఐ అధికారులు విచారించారు. బంగారం స్మగ్లింగ్‌లో ఆయన ప్రమేయమేదీ లేదని తేలాక కేసు నుంచి బయట పడినా.. ఆమెతో కలిసి ఉండడం సాధ్యం కాదని భావించి ప్రముఖ న్యాయవాది ప్రభులింగ నావడగి సాయంతో విడాకులకు అర్జీని సిద్ధం చేసుకున్నారు.

సాహిల్‌ది కీలకపాత్ర

ఇలాఉంటే కన్నడ నటి రన్యారావు బంగారం అక్రమ రవాణా కేసులో డీఆర్ఐ రిమాండ్ నివేదికలో మరిన్ని విషయాలు వెలుగుచూశాయి. ఈ వ్యవహారంలో ఆభరణాల వ్యాపారి సాహిల్ సకారియా జైన్ కీలక పాత్ర పోషించినట్లు డీఆర్ పేర్కొంది. బంగారం అక్రమ లావాదేవీల విషయంలో ఆమెకు సహకరించడమే కాకుండా.. హవాలా నగదు బదిలీలకూ సాయం చేసినట్లు తెలిపింది. రూ.40 కోట్ల విలువైన 49.6 కిలోల బంగారం అక్రమ లావాదేవీల్లో రన్యారావుకు సహకరించడంలో సాహిల్ కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా దుబాయ్‌కి దాదాపు రూ.38 కోట్లు, బెంగళూరులోని రన్యాకు రూ.1.73 కోట్ల హవాలా డబ్బును బదిలీ చేయడంలో సాయం చేసినట్లు సాహిల్ అంగీకరించాడని డీఆర్ఐ వెల్లడించింది. గత మార్చి 4న రన్యా నివాసంలో పట్టుబడిన రూ.2.67 కోట్ల నగదును.. దుబాయ్‌లో బంగారం కొని, బెంగళూరులో విక్రయించడం ద్వారా ఆమెకు లాభంగా వచ్చిన హవాలా డబ్బుగా డీఆర్ఐ తెలిపింది. ప్రతి లావాదేవీకి రూ.55 వేల కమీషన్ అందుకున్నానని సాహిల్ అంగీకరించినట్లు పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో రూ.11.56 కోట్ల విలువైన 14.56 కిలోల బంగారాన్ని అమ్మేందుకు, హవాలా ద్వారా రూ.11 కోట్లు దుబాయ్‌కు బదిలీ చేసేందుకు రన్యాకు సాహిల్ సహకరించాడు. ఆమెకూ రూ.55 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఫిబ్రవరిలో రూ.11.81 కోట్ల విలువైన 13.43 కిలోల బంగారాన్ని విక్రయించేందుకు సాయం చేశాడు. అదే నెలలో రూ.11.25 కోట్ల హవాలా నిధులను దుబాయ్‌కు, రూ.55.81 లక్షలను బెంగళూరులోని ఆమెకు బదిలీ చేశాడని డీఆర్ ఐ తెలిపింది. సాహిల్కు చెందిన రెండు పోన్లు, ల్యాప్‌టాప్ నుంచి సేకరించిన ఆధారాలు.. ఈ వ్యవహారాల్లో అతడి పాత్రను తేటతెల్లం చేస్తున్నాయని చెప్పింది.

ఇప్పటివరకు ఈ కేసులో రన్యా సహా ముగ్గురిని అరెస్టు చేశారు. ఆభరణాల వ్యాపారి సాహిల్ జైన్ ఏ3గా కస్టడీలోకి తీసుకున్నారు. అతడిని ఏప్రిల్ 7 వరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. మరోవైపు.. బెయిల్ కోసం రన్యారావు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. బెయిల్ విషయంలో ఆర్థిక నేరాల ప్రత్యేక న్యాయస్థానం, 64వ సెషన్స్ కోర్టులో ఇప్పటికే ఆమెకు నిరాశ ఎదురైంది.



# ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవు

## - 2016 నాటి నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## - పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి భారీ ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో ఆ రాష్ట్రంలోని మమత బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్లపై దర్యాప్తు చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ 25 వేల టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కలకత్తా హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది.

ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ (ఎస్ఎల్ఎస్‌టీ) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది. నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా తీర్పు వెలువరించింది. నియామక ప్రక్రియను కలుషితమైనది, కళంకమైనదిగా అభివర్ణించింది. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. ఆ నియామకాలు చెల్లవని స్పష్టంచేసింది. అయితే, ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు ఇప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

ఇక, మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు పూర్తి చేయాలని బెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, దివ్యాంగ ఉపాధ్యాయులకు మానవతా కోణంలో ఊరట కల్పించింది. వారు విధుల్లో కొనసాగొచ్చని స్పష్టంచేసింది. ఇక, ఈ కుంభకోణం వ్యవహారంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలో సీబీఐని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ మమత సర్కారు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 4న విచారణ జరుపుతామని ధర్మాసనం పేర్కొంది.

ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,758 మందికి అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థ చటర్జీని ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# మనది అభివృద్ధి వాదం

## థాయిలాండ్ పర్యటనలో ప్రధాని మోదీ వ్యాఖ్య



బిమ్స్ టెక్ సదస్సులో భాగంగా ప్రధాని మోదీ థాయిలాండ్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో భేటీ అయ్యారు. థాయ్ ప్రజల జీవితాల్లో రామాయణ ఇతిహాసంలోని గాథలు భాగమని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రాంతాలకు చెందిన 7 దేశాల సమాగమమైన బంగాళాఖాత ప్రాంత బహుళ రంగ, సాంకేతిక, ఆర్థిక సహకార (బిమ్ స్టెక్) సదస్సు కోసం రెండు రోజులపాటు గురువారం మోదీ థాయ్‌లాండ్ వెళ్లారు. ప్రధానుల భేటీ అనంతరం మోదీ మాట్లాడుతూ.. "భారత్–థాయిలాండ్ మధ్య శతాబ్దాలుగా సంబంధాలు కొనసాగుతున్నాయి.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలతో బలమైన బంధం ఏర్పడింది. బౌద్ధమతం వ్యాప్తి మన ప్రజలను అనుసంధానించింది. అయుతయ నుంచి నలంద వరకు మేధావులు రాకపోకలు సాగించారు.

రామాయణ గాథలు థాయ్ ప్రజల జీవితాల్లో ఒక భాగమయ్యాయి. సంస్కృతం, పాళీ భాషల ప్రభావం నేటికీ ఇరువురి సంప్రదాయాల్లో ప్రతిబింబిస్తుంది. నా పర్యటన సందర్భంగా 18వ శతాబ్దపు రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ఒక స్మారక స్టాంపును విడుదల చేసిన థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని హర్షం వ్యక్తంచేశారు.

భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో–పసిఫిక్ విజన్‌లో థాయిలాండ్ కీలక పాత్ర అని మోదీ అన్నారు. తమ రెండు దేశాలు అభివృద్ధి వాదాన్ని సమర్థిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని చైనాను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఇటీవల సంభవించిన భూకంపంలో మృతి చెందిన వారికి భారత్ తరపున సంతాపం తెలియజేశారు. ఈ సాయంత్రం ఆయన బిమ్ స్టెక్ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తోపాటు థాయిలాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. బ్యాంకాక్ పర్యటనలో భాగంగా మోదీ పదవ 'రామ'గా కూడా ప్రసిద్ధుడైన థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కోమ్‌ను కలుస్తారు.

# జాగ్రత్త! వెళ్తే రాలేరేమో!

## హెచ్1బి వీసాదారులకు టెక్ కంపెనీల అలెర్ట్ మెసేజ్‌లు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసదారుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ పాలసీ విషయంలో ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్న గందరగోళం గుబులు పుట్టిస్తోంది. ఈ తరుణంలో టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌వంటి సంస్థలు హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేశాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో లేదోననే ఆందోళనల మధ్య ఈ హెచ్చరిక చేశాయి. తిరిగి అమెరికా ప్రవేశానికి నిరాకరిస్తారేమోననే భయంతో భారత్ వెళ్లాలనే ప్లాన్‌ను వాయిదా వేసుకున్నామని ఇద్దరు వీసాదారులు మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేయాలని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై ఓ భారత ఉద్యోగి ఆందోళన వ్యక్తంచేశారు. చట్టాన్ని మార్చితే, మున్ముందు జన్మించే పిల్లలకు ఏ దేశం లేకుండా పోతుందని వాపోయారు. అమెరికా పౌరులు కానివారు ఎవరైనా ఈ దేశంలో చట్టవిరుద్ధంగా ఉంటున్నారనే భావన ఉందని మరొకరు వెల్లడించారు. ఈ పరిణామాల వేళ.. ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలు వెంట ఉంచుకుంటున్నామని మరికొందరు చెప్పారు.

హెచ్1బీ వీసా అనేది అమెరికాలో పనిచేయడానికి విదేశీ వృత్తి నిపుణులకు ఇచ్చే ఒక తాత్కాలిక వీసా. ఇది ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులకు అమెరికా కంపెనీలు స్పాన్సర్ చేస్తాయి. హెచ్1బీ వీసా ప్రొగ్రామ్ కింద లాటరీ సిస్టమ్ ద్వారా ప్రతిఏటా 65వేల వీసాలను జారీ చేస్తున్నారు. విదేశీ వృత్తి నిపుణలు మరీ ముఖ్యంగా భారతీయులు ఈ ప్రొగ్రామ్ కింద అమెరికా ఐటీ పరిశ్రమలో పనిచేస్తున్నారు. వీరు ఆ రంగం వృద్ధిలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారు. వీటిని పొందేవారిలో భారత్, చైనా, కెనడా పౌరులు ముందువరుసలో ఉన్నారు. వారిని ఎక్కువగా నియమించుకుంటున్నవారిలో అమెజాన్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, యాపిల్‌వంటి సంస్థలున్నాయి.

ఇటీవల అమెరికా వలస విభాగం అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన సంగతి తెలిసిందే. హెచ్–1బీ, ఎఫ్–1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. విదేశాల్లో ఎక్కువ కాలం ఉండి అమెరికాకు తిరిగొచ్చే వలసదారులు కస్టమ్స్, బార్డర్ అధికారులు అడిగే సుదీర్ఘ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. వలసదారులంతా తమ స్వదేశీ పాస్‌పోర్టుతోపాటు అన్ని పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. గ్రీన్‌కార్డు, వీసా, రీఎంట్రీ పర్మిట్, ఎంప్లాయ్మెంట్ వెరిఫికేషన్ లెటర్, ఫెడరల్ ఇన్‌కం ట్యాక్స్ చెల్లింపులు, వేతన స్లిప్పుల వంటివి సరి చూసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులైతే సంబంధిత కళాశాల, యూనివర్సిటీ ఇచ్చిన అనుమతి పత్రంతోపాటు, యూఎస్ బ్యాంకు ఖాతా వివరాల వంటివి చూపించాలని పేర్కొన్నారు.



# తుర్కియేలో చిక్కుకున్న 200 మంది భారతీయులు

## విమానం అత్యవసర ల్యాండింగే కారణం

లండన్ నుంచి ముంబయికి రావాల్సిన విమానం తుర్కియేలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. దాంతో అక్కడి మారుమూల విమానాశ్రయంలో బుధవారం రాత్రి నుంచి 200మంది భారత ప్రయాణికులు చిక్కుకుపోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. లండన్ నుంచి వర్జిన్ అట్లాంటిక్ విమానం ముంబయికి బయలుదేరింది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా తుర్కియేలోని మారుమూల ప్రాంతంలోని దియార్‌బకిర్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. అయితే ల్యాండయ్యే సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని ప్రయాణికులు చెప్పారు. దాంతో దాదాపు 20 గంటలుగా ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. వారిలో 200 మందికిపైగా భారతీయులున్నారని మీడియా కథనాలు తెలిపాయి. అయితే తిరిగి వారు ఎప్పుడు గమ్యస్థానం చేరతారనే దానిపై స్పష్టత లేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల గురించి విమానయాన సంస్థనుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే ప్రస్తుతం ఎదురైన సమస్యను పరిష్కరించేందుకు కావాల్సిన సౌకర్యాలు ఆ విమానాశ్రయంలో లేవని ఓ ప్రయాణికుడు వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా రవాణా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. తమకు విమానాశ్రయంలో తగిన సౌకర్యాలు లేవని, అది మిలిటరీ బేస్ కావడంతో అక్కడినుంచి బయటకు వెళ్లడానికి కూడా లేదని తెలిపారు.

# మా లెక్క మాకుంటుంది

**టారిఫ్‌లపై ధీటుగా స్పందిస్తామన్న చైనా**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకటనపై చైనా తీవ్రంగా స్పందించింది. యూఎస్ వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే ప్రపంచ ఆర్థికాభివృద్ధికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించింది. బీజింగ్ వాణిజ్య మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో ఈమేరకు వ్యాఖ్యానించింది. చైనా దిగుమతులపై ట్రంప్ 34 శాతం సుంకం ప్రకటించారు. దీనిపై డ్రాగన్ స్పందిస్తూ.. 'అమెరికా టారిఫ్‌ను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ట్రంప్ ప్రక టన ఏకపక్షంగా ఉంది. ఇవి అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు అనుగు ణంగా లేవు. ప్రపంచ ఆర్థికాభివృద్ధిని ప్రమాదంలో పడేస్తాయి. వాటిని తక్షణమే వెనక్కి తీసుకోండి. వాణిజ్య విభేదాలను చర్చలతో పరిష్కరించు కోవాలి.. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని పేర్కొంది. ఈసందర్భ ంగా తమ సొంత ప్రయోజనాలను కాపాడుకునేందుకు దృఢంగా ప్రతిస్పంది స్తామని ప్రతిజ్ఞ చేసింది. చైనా దిగుమతులపై ఇప్పటికే ఉన్న 20శాతం సుంకాలను ఆయన 34శాతానికి చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇది ఫెంటనీల్ డ్రగ్ అక్రమాలను అడ్డుకోవడానికి దోహదపడుతోందని వైట్ హౌస్ పేర్కొంది.

# జనంలేని దీవులనూ వదలని ట్రంపు సుంకాలు!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం పలు దేశాలపై పరస్పర సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. అంటార్కిటికా దీవులపై ఆయన టారిఫ్‌లు ప్రకటించారు. జనసంచారం లేని దీవులపైనా ఆయన సుంకాలు విధించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియా నియంత్రణలోని హియర్డ్, మెక్‌డొనాల్డ్ ఐలాండ్లపై ట్రంప్ 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ చర్యపై ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ టారిఫ్‌ల నుంచి భూమిపై ఎక్కడా రక్షణలేదని వ్యాఖ్యానించారు. ఇది స్నేహితుడు చేసే చర్య కాదన్నారు. అలాగని తాము యూఎస్ దిగుమతులపై పరస్పర సుంకాలు విధించబోమన్నారు. ఈ దీవులు ఆస్ట్రేలియన్ భూభాగంలోనివిగా ఉండటమే టారిఫ్ విధింపునకు కారణమని వైట్‌హౌస్ అధికారి తెలిపారు.

ఇక, ఆస్ట్రేలియా ప్రధాన భూభాగం నుంచి హర్డ్, మెక్‌డొనాల్డ్ దీవులకు చేరుకునేందుకు రెండు వారాల సమయం పడుతోంది. అగ్నిపర్వతాల క్రియాశీలక ప్రాంతాలైన ఇక్కడ ఎక్కువగా సీల్స్, పెంగ్విన్లు ఇతర పక్షులు ఆవాసం ఉంటాయి. శాశ్వత జానావాసం ఉండదు. ఇదిలావుంటే.. ఆర్కిటిక్ మహాసముద్రంలోని అగ్నిపర్వత ద్వీప్ జాన్ మాయెన్‌పైనా ట్రంప్ 10శాతం సుంకం విధించారు. ఇది నార్వేలోని ట్రోమ్సోకు ఉత్తరాన 580 మైళ్ల దూరంలో ఉంటుంది. ధ్రువపు ఎలుగుబంట్లు ఉంటాయి. కేవలం పర్యాటకులకు మాత్రమే అనుమతి ఉంటుంది. నార్వే దిగుమతులపైనా ట్రంప్ 15 శాతం సుంకం విధించారు.





# సిరాజ్ ఆర్సీబీ ఓడను ముంచేశాడు

**- హర్భజన్ సింగ్**

బుధవారం బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును గుజరాత్ టైటాన్స్ జట్టు చిత్తుగా ఓడించింది. 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ ఆర్సీబీపై విజయం సాధించింది. గుజరాత్ తరఫున స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లతో, జోస్ బట్లర్ 73 పరుగులతో అజేయంగా నిలవడంతో ఆ జట్టు తేలికగా గెలుపొందింది.

ఈ మ్యాచ్ అనంతరం భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. తన మాజీ జట్టుపై సిరాజ్ ప్రతీకారం తీర్చుకున్నాడని అన్నాడు. ఆర్సీబీ ఓటమికి ప్రధాన కారణం ఆ బౌలరేనని.. ఎందుకంటే సిరాజ్ తన స్పెల్‌లో ఎక్కువ పరుగులు ఇవ్వకుండా ఆర్సీబీని ఎక్కువ పరుగులు చేయకుండా అడ్డుకున్నాడని తెలిపాడు. అంతే కాకుండా ఆర్సీబీ కీలక బ్యాటర్లు ఫిల్ సాల్ట్(14), దేవ్‌దత్ పడిక్కల్(4), లివింగ్‌స్టోన్ (54)లను సిరాజ్ ఔట్ చేశాడు.

మ్యాచ్ తర్వాత, భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తన మాజీ జట్టుపై సిరాజ్ ప్రతీకారం తీర్చుకున్నాడని మాట్లాడాడు. ఆర్సిబి ఓటమికి ప్రధాన కారణం ఆ బౌలర్, ఎందుకంటే అతను తన స్పెల్‌లో ఎక్కువ పరుగులు ఇవ్వలేదు, ఆటను గట్టిగా ఉంచాడు. అంతేకాకుండా, జట్టుకు గట్టి షాట్లు ఇచ్చిన ఫిల్ సాల్ట్ (13 బంతుల్లో 14), దేవ్‌దత్ పడిక్కల్ (3 బంతుల్లో 4), మరియు లియామ్ లివింగ్‌స్టోన్ (40 బంతుల్లో 54) లను అతను అవుట్ చేశాడు.

హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. “ఐపీఎల్ 2025 సీజన్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నందున ఉత్సాహంగా ఉన్నాడు. చాలా సంవత్సరాలు ఆడినా కూడా ఆర్సీబీ సిరాజ్ ను ఎంచుకోలేదు. ఇప్పుడు అదే సిరాజ్ ఆర్సీబీ ఓడను ముంచేశాడు. డీఎస్పీ సిరాజ్‌కు సెల్యూట్. ఇది కచ్చితంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రదర్శన. సిరాజ్‌కు అభినందనలు. గుజరాత్ టైటాన్స్ తరఫున జోస్ బట్ల అద్భుతంగా బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నాడు. రషీద్ ఖాన్ అంతగా ఏమి రాణించలేదు.” అని హర్భజన సింగ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నారు.

గుజరాత్ టైటాన్స్‌పై జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 8 వికెట్ల నష్టానికి కేవలం 169 పరుగులకే పరిమితమైంది. ఈ క్రెడిట్ అంతా గుజరాత్ టైటాన్స్ బౌలర్లకు చెందుతుంది. సాయి కిషోర్ రెండు వికెట్లు పడగొట్టగా.. రషీద్ ఖాన్ తప్ప మిగతా బౌలర్లందరూ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. రషీద్ ఖాన్ మరోసారి వికెట్ లేకుండానే ఉన్నాడు. 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ కేవలం 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రెండు విలువైన పాయింట్లతో మంచి నెట్ రన్ రేట్ సాధించింది. టోర్నమెంట్ లో వరుసగా రెండు విజయాలు సాధించిన తర్వాత ఆర్సీబీ విజయ పరంపరను గుజరాత్ టైటాన్స్ ఆపేసింది. పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

### సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి..

# 80 పరుగుల తేడాతో కోల్‌కతా ఘన విజయం



ఐపీఎల్ 18లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు హ్యాట్రిక్ ఓటమి.. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్లో ఎస్‌ఆర్హెచ్ 80 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. 201 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ 16.4 ఓవర్లలో 120 పరుగులకే కుప్పకూలింది. క్లాసెన్ (33: 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) టాప్ స్కోరర్. మెండిస్ (27: 20 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్సలు) పరుగులు చేశాడు. మిగతావారు దారుణంగా విఫలమయ్యారు. కోల్కతా బౌలర్లలో వైభవ్ అరోరా 3/29, వరుణ్ చక్రవర్తి 3/22, రస్సెల్ 2/21, హర్షిత్ రాణా 1/15, సునీల్ నరైన్ 1/30 వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వైభవ్ అరోరాకు వచ్చింది.

పెవిలియన్ కు క్యూ కట్టిన బ్యాటర్లు..

201 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ ఏ దశలోనూ విజయం దిశగా పయనించలేదు. తొలి ఓవర్ రెండో బంతికే వికెట్ కోల్పోయింది. వైభవ్ అరోరా బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (4) క్యాచ్ ఔటయ్యాడు. రెండో ఓవర్ల్లో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (2) పెవిలియన్ చేరాడు. మూడో ఓవర్ తొలి బంతికి ఇషాన్ కిషన్ (2)ను వైభవ్ అరోరా ఇంటికి పంపించాడు. దీంతో ఆ జట్టు 9 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే ఐదో ఓవర్లో నితీశ్ రెడ్డి రెండు పోర్లు, ఒక సిక్స్ కొట్టగా, మరో బ్యాటర్ మెండిస్ ఏడో ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టడంతో హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో ఒక్కసారిగా ఊపువచ్చింది. అయితే అదే ఓవర్ నాలుగో బంతికి రస్సెల్ బౌలింగ్లో నితీశ్ రెడ్డి (19: 15 బంతుల్లో 2 ఫోర్లు. ఒక సిక్స్) ఔటయ్యాడు. దీంతో తీవ్రమైన ఒత్తిడికిలోనైన ఎస్‌ఆర్‌హెచ్‌కు పరుగులు రాబట్టడం గగనమైంది. నరైన్ బౌలింగ్‌లో మెండిస్ ఔటయ్యాడు. పది ఓవర్లకు హైదరాబాద్ స్కోర్ 72/5. ఓవైపు లక్ష్యం ఎక్కువే ఉన్నప్పటికీ.. క్రీజులో హిట్టర్ క్లాసెన్, కమిన్స్ ఉండడంతో అభిమానుల్లో ఆశలు మిగిలేఉన్నాయి. ఈ దశలో 14వ ఓవర్లో వరుసగా రెండు సిక్సలు బాదిన క్లాసెన్.. ఆ తర్వాతి ఓవర్లో అరోరాకు చిక్కాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అలీ క్యాచ్ పట్టడంతో పెవిలియన్ చేరాడు. దీంతో హైదరాబాద్ ఓటమి ఖరారైంది. ఇక 16 ఓవర్లో వరుణ్ చక్రవర్తి తొలి రెండు బంతులకు కమిన్స్, సిమర్జిత్ సింగ్ను ఔట్ చేశాడు. చివరి వికెట్ను రస్సెల్ తీశాడు. దీంతో 16.4 ఓవర్లలోనే ఎస్‌ఆర్ హెచ్ కథ ముగిసింది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (60: 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సలు), రఘువంశీ (50బీ 32 బంతుల్లో 2 సిక్సులు, 5 ఫోర్లు) చెలరేగారు. కెప్టెన్ అజింక్య రహానే (38: 27 బంతుల్లో 4 సిక్సులు, ఒక ఫోర్), రింకుసింగ్ (32: 17 బంతుల్లో ఒక సిక్స్, నాలుగు ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. చివరి బంతికి రస్సెల్ (1) రనౌటయ్యాడు. డికాక్ (1), నరైన్ (7)లు నిరాశపర్చారు. సన్‌రైజర్స్ బౌలర్లలో షమీ, కమిన్స్, జీషన్ అన్సారీ, హర్షల్ పటేల్, కమిందు మెండిస్ తలో వికెట్ తీశారు.

# పాకిస్థాన్ జట్టుకు భారీ జరిమానా



పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు న్యూజిలాండ్ పర్యటన చాలా దారుణంగా సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో ఆ జట్టు 4-1 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత పాకిస్థాన్ జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ను కూడా కోల్పోయింది. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో ఓటమితో పాటు మొత్తం పాకిస్థాన్ జట్టుకు కూడా భారీ జరిమనా పడింది.

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో ఘోర పరాజయం పాలైన తర్వాత పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు మ్యాచ్ రిఫరీ జరిమానా విధించారు. రెండో వన్డేలో పాకిస్థాన్ జట్టు స్లో ఓవర్ రేట్ కారణంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. దీని కారణంగా మొత్తం జట్టుకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించారు. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. పాకిస్థాన్ జట్టు నిర్ణీత సమయం కంటే ఒక ఓవర్ వెనుకబడి ఉంది. దీని కారణంగా మ్యాచ్ రిఫరీ ఈ శిక్ష విధించాడు. జట్టులోని అందరు ఆటగాళ్లు ఈ శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

పాకిస్థాన్‌కు వరుసగా రెండో సారి జరిమానా

న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ లో పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు వరుసగా రెండోసారి జరిమానా విధించబడింది. తొలి వన్డే మ్యాచ్‌లో కూడా పాకిస్థాన్ జట్టు తన ఓవర్లను సకాలంలో పూర్తి చేయలేకపోయింది. రెండో మ్యాచ్ లో కూడా అదే జరిగింది. పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ తన తప్పును మ్యాచ్ రిఫరీ ముందు అంగీకరించాడు. దీని కారణంగా ఎటువంటి విచారణ జరగలేదు.

ఈ సిరీస్ లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ మొదటి వన్డేను 73 పరుగుల తేడాతో కోల్పోయింది. కాగా రెండో వన్డేలో న్యూజిలాండ్ పాకిస్థాన్ ను 84 పరుగుల తేడాతో ఓడించింది. ఈ రెండు వన్డే మ్యాచ్ లలో పాకిస్థాన్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ అంతగా బాగా లేదు. ఇప్పుడు సిరీస్ లోని మూడో మ్యాచ్ ఏప్రిల్ 5న బే ఓవల్ మైదానంలో జరుగుతుంది.



## గూస్‌బంప్స్ ఇచ్చిన కేసరి-2

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కేసరి చాప్టర్ 2'. అన్టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వం వహిస్తున్నారు. మాధవన్, అనన్యపాండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో మాధవన్, అక్షయ్‌ల మధ్య సంభాషణలు, వీడియో ప్రారంభంలో డైలాగులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉన్నాయి. ఏప్రిల్ 18న ఇది విడుదల కానుంది.



## ఎలాగుండేవాడ్నే.. అంటున్న సుహాస్

వైవిధ్యమైన కథలతో కెరీర్లో ముందుకెళ్తున్నాడు కథానాయకుడు సుహాస్. తాజాగా అతడు నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయిక. రామ్ గోదల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఇప్పుడు ఈ చిత్రంనుంచి 'ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే' అంటూ సాగే ఈ చిత్ర టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. శ్రీహర్ష ఈమని సాహిత్యం అందించగా, శరత్ సంతోష్ ఆలపించారు. రథన్ స్వరాలు సమకూర్చారు.

## స్పెషల్ మిషన్‌లో సిద్ధూ



సిద్ధూ జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరోతో ప్రకాశ్‌రాజ్ సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. తన మిషన్ పేరు బటర్‌ఫ్లై అంటూ సిద్ధూ సందడి చేస్తున్నారు. తాజా ట్రైలర్‌తో జాక్ ప్రాజెక్టుపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేయగలిగారు.

## గృహ హింస కేసు కొట్టేయండి

తనపై నమోదైన గృహ హింస కేసును కొట్టివేయాలంటూ నటి హన్సిక బాంబే హైకోర్టును ఆశ్రయించారు. క్వాష్




పిటిషన్ దాఖలు చేశారు. సోదరుడి భార్య ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై గతంలో కేసునమోదైన సంగతి తెలిసిందే. జస్టిస్ సారంగ్ కోత్వాల్, జస్టిస్ ఎస్ఎం మోదక్‌లతో కూడిన ధర్మాసనం హన్సిక సోదరుడి భార్యకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3కు వాయిదా వేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్సును 2020లో వివాహం చేసుకున్నారు. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సిక సహా సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ క్రమంలో 2025 ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ హన్సిక, ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

బ్లో అప్



వామికా గబ్బి

## అదీ.. ఫిట్నెస్ అంటే



వయసు ఒక నెంబర్ మాత్రమేనన్నారు బాలీవుడ్ నటి కరీనాకపూర్. జీవితమంతా పని చేయాలనుందన్నారు. తాజాగా ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె నటనను, వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం గురించి మాట్లాడారు. ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటేనే చిత్ర పరిశ్రమలో అవకాశాలు వస్తాయని చెప్పారు. "నా దృష్టిలో వయసు సంఖ్య మాత్రమే. వృద్ధాప్యం వల్ల ఎదురయ్యే ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి నేను ఫిట్‌గా ఉండాలనుకుంటున్నాను. 75 ఏళ్ల వయసులో సెక్సుకు వెళ్లాల్సి వచ్చినా ఆలోచించకుండా వెళ్లగలగాలి. నా మనవరాళ్లను ఎత్తుకోవడానికి వంగగలగాలి. నా జీవితమంతా పని చేయాలి. అందంగా ఉండడానికి ట్రీట్మెంట్లు తీసుకొనే బదులు ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ జీవనశైలిలో మార్పులు చేసుకుంటే సరిపోతుంది. ఇష్టమైన ఆహారం తీసుకోవడంలో వెనకడుగు వేయను. నా టీనేజ్‌లో అసలు డైట్ పాటించలేదు. ఇప్పటికీ మూడు రోజులకు మించి కిచిడి తినకుండా ఉండలేను. దానికి తగినట్టు వ్యాయామం చేస్తాను. ప్రతి స్త్రీ తన జీవితాన్ని తనకు నచ్చినట్లు జీవించాలి. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. భరోసాతో ముందుకుసాగాలి. మనపై మనకు నమ్మకం ఉంటేనే ఇతరులకు మార్గదర్శకంగా ఉంటాం" అని చెప్పారు. ఇక సినిమాల విషయానికొస్తే కరీనా నటించిన 'ది బకింగ్‌హామ్ మర్డర్స్' నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో ఆమె డిటెక్టివ్‌గా కనిపించారు. హన్సల్ మెహతా దర్శకత్వంలో క్రైమ్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. బీఎఫ్ఐ లండన్ ఫిల్మ్ ఫెస్టివల్లోనూ దీన్ని ప్రదర్శించారు.

## భయపెట్టనున్న చోరీ-2

2021లో వచ్చి ప్రేక్షకులను భయపెట్టిన సినిమా 'చోరి'. ఇప్పుడు దీనికి సీక్వెల్ సిద్ధమైంది. 'చోరీ 2' అంటూ ప్రేక్షకులను మరోసారి భయపెట్టనుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఏప్రిల్ 11నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా దీని ట్రైలర్‌ను సంస్థ విడుదల చేసింది. విశాల్ ఫూరియా దర్శకత్వం వహించిన సినిమాలో బాలీవుడ్ నటి నుష్రత్ బరూచా ప్రధానపాత్రలో కనిపించారు.



'పీడకలలు ఎప్పటికీ మర్చిపోలేం. అవి ఈసారి మరింత దారుణంగా ఉంటాయి' అంటూ ట్రైలర్‌ను విడుదల చేసింది టీమ్.

## అక్టోబర్ 1నే కాంతార ప్రీక్వెల్

కన్నడ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్టయిన పలు చిత్రాల్లో కొన్నేళ్ల కితం వచ్చిన సెన్సేషనల్ డివోషనల్ హిట్ "కాంతార" ఒకటి. నటుడు రిషబ్ శెట్టి హీరో తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ భారీ హిట్‌కి ప్రీక్వెల్‌ని అనౌన్స్ చేసి భారీ హంగులతో తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ ఇపుడు శరవేగంగా జరుగుతుండగా సినిమా రిలీజ్‌పై పుకార్లు అయితే ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ సినిమాని మేకర్స్ అక్టోబర్ 1న పాన్ ఇండియా లెవెల్లో లాక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ డేట్‌లో సినిమా రాదు అని కొన్ని రూమర్స్ వైరల్ అవుతుండగా మేకర్స్ దీనికి చెక్ పెట్టారు. సినిమా అనుకున్నట్టే ఆన్ టైం వచ్చి తీరుతుంది అని కన్ఫర్మ్ చేశారు. దీనితో ఈ అవైటెడ్ ప్రీక్వెల్ సినిమాపై క్లారిటీ వచ్చేసినట్టే అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా హొంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



## ఎవరికైనా సపోర్ట్ కావాలి

ఇటీవల 'సికందర్' అంటూ ప్రేక్షకులను పలకరించారు స్టార్ హీరో సల్మానాఖాన్. అయితే ఈ సినిమా విడుదలయ్యాక.. బాలీవుడ్ నటీనటులు చాలామంది దీనిగురించి మాట్లాడలేదు. సల్మాన్ తన తోటి స్టార్స్ సినిమా ప్రచారాల్లోనూ పాల్గొంటూనే ఉంటారు. అయినప్పటికీ 'సికందర్'ను ఎవరూ సపోర్ట్ చేయలేదు. తాజాగా వీరి మౌనంపై సల్మాన్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. తనకు కూడా మద్దతు కావాలన్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. "బహుశా బాలీవుడ్‌లోని వారంతా నాకు ఎవరి సపోర్ట్ అవసరం లేదు అనుకున్నారేమో! అందుకే ఎవరూ స్పందించలేదు. కానీ ప్రతి మనిషికీ మద్దతు కావాలి.

నాకూ సపోర్ట్ కావాలి" అని చెప్పారు. సికందర్ విడుదలకు ముందు ఆమిర్‌ఖాన్, సన్నీదేవోల్ మాత్రమే దీనిపై పోస్టులు పెట్టారు. సినిమా విజయం సాధించాలని కోరుతూ సన్నీదేవోల్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. రిలీజ్‌కు ముందు దర్శకుడు ఏఆర్ మురుగదాస్‌తో కలసి ఆమిరాఖాన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. వీరిద్దరూ వినా బాలీవుడ్ స్టార్స్ ఎవరూ దీన్ని ప్రమోట్ చేయలేదు. ఇక తనకు పనిపై నిబద్ధత లేదంటూ వచ్చిన కథనాలపై సల్మాన్ ఇటీవల స్పందించారు. నిబద్ధత లేకపోతే ఇంత పెద్ద స్టార్ అయ్యేవాడిని కాదుగా. సినిమాకు సంబంధించిన ప్రతి విషయంలోనూ భాగమవుతానని తెలిపారు. 'సికందర్' సినిమా బాక్సాఫీసు వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది.